ASTROLOGY

WHY GROPING IN THE DARK when prof. D. Bir the great astrologer of Calcutta is back again at your service. Have your problems about Health, Marriage, Service, bright and dark days for business etc. etc. solved through him. One year reading detailed Rs. 7/- replies to 5 questions Rs. 3/-.

Send date and time of birth or time of writing the letter.

Prof. D. BIR, Palmist and Astrologer,
3, Mangoe Lane, Calcutta.

ఆంధ్రపత్రిక

317106

వసంతకుసుమాకరం

మధుమేహానికు, బాధపడుచున్నవారు, జీర్ణ సంబంధవ్యాధులకు ఆశ్చర్యకరము.

విదేశములందును మా ఔషధము వారికి ప్రఖ్యాతి గాంచినది. 1 డబ్బి రు 25/-

పూర్ణ చంద్రోదయము

కుష్ఠు, సర్వ సర్వము, పీనా ఉదరములకు, బంగారము కలిపియున్నది. 1 డబ్బి రు 20/-

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
ఏలూరు.

The Andhra Patrika, Madras. } Regd. N. M. 1118 Vol. 35 No 77 FRIDAY 18th JUNE 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

మలయాలో తీవ్ర అశాంతి

సైనికప్రయోగంద్వారా శాంతిస్థాపనకు బ్రిటిష్ ప్రభుత్వాలోచన : కామన్సులో ప్రకటన

సింగపూర్, జూన్ 16: ఈ దుర్భర మలయాలో బయలుదేరిన అశాంతివలన కొద్దిసేపు ప్రమాదకరమైనది. దాదాపుగా ఈ దేశపు దురదృష్టపు బ్రిటిషువ్యక్తులూ, ఇద్దరు చైనీయులూ హత్యచేయబడినారు. ఈ అశాంతి విజృంభించకుండా అపేనిమిత్తం బ్రిటిష్ హైకమిషనర్ సర్ ఎడ్వర్డ్ జెంక్ పోలీసులకు అసాధారణాధికారాలను ఇచ్చారు. అనుమతి లేకుండా ఆయుధాలను ఉంచుకున్నవారికి మరణదండన విధించవచ్చునని చట్టబద్ధం బడినది. అరెస్టులు, సోదాలు, రిజిస్ట్రేషన్లు, సమావేశాలను రద్దుచేయుటం, రహదారిమార్గాలను బందుచేయుటం, మోటార్లు, ఇతర మొదలైనవాటిని స్వాధీనపరచుకొనుటం, మొదలైన విషయాలలో పోలీసులకు అసాధారణాధికారాలు ఇవ్వబడినవి.

మలయాలోని రబ్బరు, తగరం పరిశ్రమలను నాశనంచేయాలని కమ్యూనిస్టు రక్షకదళానికి చెందిన చైనీస్ బందిపోట్లు ఈ పనులను చేస్తున్నారని మలయా ప్రభుత్వం ప్రకటించినది. ఈ రబ్బరుతోటల యజమానులను, కొమింటాంగ్ (నాంకింగ్ పక్షం) అభిమానులయిన చైనీయులనూ హత్యచేస్తున్నారు. రబ్బరుతోటల యజమానులు కార్మికులపై జరిపిన శిక్షలకు ఇది ప్రతీకారమని ఎంచబడుతున్నది.

ఈవేళ బ్రిటిష్ కామన్సుసభలో ఈ విషయమై చర్చజరిగినది. కన్సర్వేటివ్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ, వలసరాజ్యమంత్రి శ్రీ జార్జ్ హాన్సన్ ఈ కింది విధంగా తెలియజేశాడు: "మలయాలో శాంతిని నెలకొల్పటానికి సైన్యాలను ఉపయోగించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దౌర్జన్య చర్యలతో సంబంధమున్నవారిని దేశాన్నుండి బహిష్కరించే విషయంకూడా ఆలోచనలో ఉన్నది. దీనికి కమ్యూనిస్టు ప్రోత్సాహం ఉన్నదన్న విషయం ఎట్లావున్నా, దౌర్జన్య ప్రచారాన్ని ప్రతిఘటించే ఏర్పాట్లు చేయబడినవి. కిందటివారంలో 22 సమ్మెలు జరిగి 4800 కార్మికులు పాల్గొనగా, అంతకు కిందటివారంలో 27 సమ్మెలు జరిగి 6900 కార్మికులు పాల్గొన్నారు. ట్రేడ్ యూనియన్ నిబంధనలు మరింత కట్టుదిట్టం చేయబడినవి.

కమ్యూనిస్టు సభ్యుడు గెలాఘర్ కార్మికన్యాయపర్యవేక్షకులకు కమ్యూనిస్టుల సంబంధం వున్నదనటానికి తగిన సాక్ష్యంలేనిదే అనకూడదని విమర్శించాడు. అఖిలమలయా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్‌ను మలయా ప్రభుత్వం ఆపలు ఎందుకు నిషేధించినది అని అతడు సవాలుచేశాడు. సంవత్సరాల తరబడి బ్రిటిష్ పోలీసులు మలయా ప్రజలను అణచిపెట్టి ఉండగా, కార్మికోద్యమాలను ఇష్టపడు ప్రభుత్వం నిషేధించటం ప్రభుత్వ నిరంకుశత్వం కాక మరేమిటని అతడు విమర్శించాడు.

కమ్యూనిస్టుపత్రికపై దాడి

ముగ్గురు బ్రిటిషువాళ్లూ, ఇద్దరు చైనీయులూ హత్యచేయబడినవార్త వచ్చినతరువాత, మలయాపోలీసులు ఈ దేశ అగ్రరాజధాని కోలాలంపూర్‌లోని కమ్యూనిస్టు వార్తాపత్రిక 'మిన్‌షెంగ్ పావ్' కార్యాలయంపై దాడిచేసి 20 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేశారు.

సయాంలో దాడి

నిన్న సయాంపోలీసులు కమ్యూనిస్టు అభిమానులయిన అనేక చైనీస్ ఉపాధ్యాయులను, 40 మంది రహస్యసంస్థల నాయకులను, అరెస్టు చేశారని బాంకాక్‌లోని రాయిటర్ విలేఖరి తెలియజేశాడు. చైనా ఉపాధ్యాయులలో ఎక్కువమంది చైనా నుండి ఈ మధ్యనే సయాముకు వచ్చినట్లు తెలుస్తున్నది. వీరిలో కొందరు బర్మా ద్వారా నాటుదారిన వచ్చారట. ఈ అరెస్టులు ఇకముందు పెద్దఎత్తున జరగబోయే కమ్యూనిస్టుపోటీకు ఉపోద్ఘాతమని ఒక సయాం ప్రభుత్వోద్యోగి తెలియజేశాడని రాయిటర్ విలేఖరి తెలియజేశాడు.

గఫార్ ఖాన్‌కు 3 సం॥లు కఠినశిక్ష

మరి ముగ్గురు సరిహద్దు ఎఱ్ఱచొక్కా నాయకుల అరెస్టు

పెషావరు, జూన్ 16: సరిహద్దుగాంధి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖానుగారికి కోహాట్ జిల్లా సెషన్స్ న్యాయస్థానం సరిహద్దుగాస్త్రీనేరముల నిబంధన-యందలి 40 వ సెక్షను ననుసరించి మూడు సంవత్సరములు కఠినశిక్ష విధించెను. ఖాన్‌గారి కేసు విచారణ బంద్ ఖాన్ పాలో జరిగెను.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖానుగారి కనిష్ఠుడు ఖాన్ అబ్దుల్ లతీఫ్ ఖాను; సరిహద్దు ఎఱ్ఱచొక్కావారి నాయకులగు ఖాన్ అబ్దుల్ అజీజ్ ఖాన్, ఎమ్. ఎల్. ఏ. ఖాన్ గుహూర్ ఖాన్‌గారలు కూడ నిన్న అరెస్టుకాబడిరి. అ. ప్రె.

భాషారాష్ట్ర నిర్మాణావకాశముల విచారణకు ప్రత్యేక కమీషన్ నియామకం

రచనాసంఘసిఫార్సులననుసరించి రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునిప్రకటన

ఏరాష్ట్రముల నిర్మాణం జరగాలో తెలుపుతూ స్థూలంగా సరిహద్దులను వివరించాలని సూచన

న్యూఢిల్లీ, జూన్ 16: ఆంధ్ర, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రీయుల నిర్మాణమునకు సంబంధించిన వివిధ విషయములను సమగ్రముగా పరిశీలించి రాజ్యాంగ పరిషత్తుకు నివేదించుటకొరకై పరిషదధ్యక్షుడు, రాజ్యాంగ రచనా ఉపసంఘ శిఫార్సులపై ఒక ఉపసంఘమును నియోగించెను.

భాషాప్రయుక్తముగా ఆంధ్ర, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రీయులను నిర్మించుట సాధ్యమగునని తేలినచో, అట్లు నూతన రాష్ట్రములుగా నిర్మించుటవలన, ఆర్థిక విషయము బోనూ పరిపాలన వ్యవహారములలోను చెడువంటి ఫలితములు సంభవించేటి యీ ఉపసంఘం పరిశీలించి రాజ్యాంగ పరిషత్తుకు నివేదించును.

భారతరాజ్యాంగ పరిషత్తు కార్యాలయమునుండి యీ సమాచారప్రకటన వెలువడెను.

"భాషాప్రాతిపదికపై కొన్నిరాష్ట్రముల నిర్మించాలన్న విషయం యిటీవల కొంతకాలంగా ప్రజాదృష్టికి వచ్చింది. భారతరాజ్యాంగ పరిషత్తుచే నియోగింపబడిన రాజ్యాంగ రచనాసంఘం," నూతనరాష్ట్రీయ నిర్మాణమునకు సంబంధించిన వివిధ విషయములను సమగ్రముగా పరిశీలించి, పరిషత్తుకు నివేదించుటకు ఒక ఉపసంఘమును నియోగించుట చేయవలెనని శిఫార్సు చేసినది. రాజ్యాంగ రచనాసంఘపు శిఫార్సు ఆమోదించుటకు పూర్వమే మొదటి ఉపన్యాసంలోనూ నూతన రాష్ట్రములనేర్పరుచుట పరిశీలించుటకు 1935 ఇండియా ప్రభుత్వ చట్టంలోని 290 సెక్షన్ ప్రకారం నూతనరాష్ట్రములు సృష్టి అయ్యేటందుకు, వీలుగా సకాలములో నివేదికను పరిషత్తుకు అందచేయాలని ఉపసంఘానికి ఆశ మివ్వబడెనని గూడా కాన్స్టిట్యూంట్ రచనా సంఘం శిఫార్సు చేసింది.

రాజ్యాంగరచనా సంఘం చేసిన యీ శిఫారసును పురస్కరించుకొని, యీ దిగువ సభ్యులతో, ఆంధ్ర, కర్ణాటక, కేరళ మహారాష్ట్రీయుల నిర్మాణమునకు సంబంధించిన వివిధ విషయములను పరిశీలించేందుకు పరిషదధ్యక్షుడు ఒక ఉపసంఘమును నియమించెను. ఈ దిగువ పేర్కొనినవారు ఈ ఉపసంఘానికి అసోసియేటెడ్ సభ్యులుగ నియమింపబడిరి. ఉపసంఘ వ్యవహారములలో యీఅసోసియేటెడ్ సభ్యులు యథేచ్ఛగా పాల్గొనెదరు. కాని నివేదికను తయారుచేయడంలో పాల్గొనేహక్కు నివేదికపై చేద్రాలువేసే అధికారం వీరికి ఉండదు. (కమీషన్ సభ్యులపేర్లు విడిగా ప్రక్కన ప్రకటింపబడినవి)

పరిశీలకసంఘం ఈ క్రింది ఆదేశాలను అనుసరించి పనిచేయవలసియుంటుంది.

1. పైన పేర్కొనబడిన పేరాలో పొందుపరచిన ప్రశ్నలలో ఏదేనైనా నూతనరాష్ట్రీయులగా సృష్టించడానికి వీలున్నదా? అని "ఏవి? ఉజ్జాయింపుగా వాటి సరిహద్దులు ఏవి? సరియైన సరిహద్దులను ఉద్దేశించి రాజ్యాంగ సరిహద్దు నిర్ణయ సంఘం నేలగలదు. క్రొత్తగా రాష్ట్రాలనుఏర్పాటు చేసినట్లయితే, ఆర్థిక, ప్రభుత్వాదాయ, ప్రభుత్వ పరిపాలన విషయములలో, తదితర విషయములలోనూ పర్యవసానం ఏ విధంగా వుంటుంది?

(3) ఇందుమూలన ఇరుగుపొరుగు రాష్ట్రాల ఆర్థిక, ప్రభుత్వాదాయ, ప్రభుత్వ పరిపాలన మొదలైన విషయాలలో ఫలిత వ్యవహారాలు ఏవిధంగావుంటవి?

"ఆంధ్రప్రజలంతా ఏకగ్రీవంగా పని చెయ్యాలి"

రెవెన్యూమంత్రి విన్నపము

మద్రాసు ప్రభుత్వ రెవెన్యూ మంత్రి కళావెంకట్రావుగారు కమ్యునల్ నియామకమును గూర్చి ఆంధ్రపత్రిక ప్రతినిధితో ఘనులు చెప్పిరి: "నేటికి భాషారాష్ట్ర విభజనకుగూర్చిన సంఘము ఏర్పడుట చాలా సంతోషదాయకము. ప్రస్తుత దేశపరిస్థితులలో భాషారాష్ట్ర నిర్మాణము శాంతియుతంగా ఇష్టములేకున్నను, ప్రజాభిప్రాయమును గౌరవించి సంఘమును నియమించినందులకు రాజ్యాంగ పరిషదధ్యక్షులను ఎంతయు కొనియాడవలసి ఉన్నది.

ఈ సంఘమువారి ముఖ్యమైనపని ఏవీ నూతన భాషారాష్ట్రములు భారత రాజ్యాంగ ప్రణాళికలో చేర్చవలసి ఉన్నదో నిర్ణయించుట అయి ఉన్నది. ఇది సరిహద్దు నిర్ణయ సంఘముకాదు. అందువల్ల ఈ సంఘము వారు నిర్ణయించబోయే నూతన రాష్ట్రములలో ఆంధ్రరాష్ట్రము కూడా ఏర్పడ చేర్చబడగలదని ఆశించుచున్నాను. అయినప్పటికి సంఘమువారి ఎదుట మూడు ఆంధ్రరాష్ట్రములు వాజశేయము, ఆర్థికము, ఎటులనగా స్వయంపోషకరాష్ట్రములో నిరూపించవలసిన బాధ్యత మనపైఉన్నది.

అందుకు ఆంధ్రమహాసభవారు, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసుసంఘమువారు శ్రద్ధగా కృషిచెయ్యవలసి ఉన్నది. ప్రభుత్వము వారుకూడా తమ సలహాలను సలయుఅంశాలను ఇచ్చుటకు సహాయపడగలరు. ఈవిషయంలో ఆంధ్రరాష్ట్రములోని అందరు ప్రజలను ఏకగ్రీవమైన అభిప్రాయముతో కృషిచేసెదరని ఆశించుచున్నాను."

"విభజనపథకం, స్వతంత్రయూదు ప్రభుత్వం రెండూ రద్దుకావాలి"

పాలస్తీనాలో శాంతిస్థాపనకు ఇవే ప్రధానషరతులని అరబ్బుల స్పష్టీకరణ

బండుంగ్, జూన్ 16: పాలస్తీనా పవిత్రభూమిలో శాంతిపునర్దర్శింపబడవలసినంతే, ముఖ్యంగా పాలస్తీనా విభజన, స్వతంత్రయూదు రాజ్యము రద్దుకావాలని, పాలస్తీనా సమస్యపరిష్కార సమాలోచనలకు యిదే మన ప్రధానషరతులని, అరబ్ నాయకులు, ఇక్కడ రాజ్యసమితి మధ్యవర్తియైన బెర్నాడోట్‌కు స్పష్టముగా తెలియజేసిరి." అని అరబ్ లీగు ప్రధానకార్యదర్శి అజ్జాంపాషా నేడు చెప్పెనని.

ఈజిప్టియన్ ప్రధాని నోక్రాషీపాషా లెబనీస్ ప్రధాని రియాద్ ఆల్‌సోల్హ్ బే, ట్రాన్స్‌జార్డాన్ విదేశాంగమంత్రి ముల్కీ వాజీపాషాలతో కలిసి, అజ్జాంపాషా యీరోజు ఉదయం సమితి మధ్యవర్తియైన బెర్నాడోట్‌తో సంభాషించెను. త్వరలో తాను సిరీ అరేబియా రాజైన ఇబిన్ సాద్‌ను సందర్శించబోవుట, అరబ్ ఐక్యతకు ప్రత్యక్షనిదర్శనమని అమ్మాన్ నగరమునుండి అబ్దుల్లారాజు ప్రకటించెను. కడచిన 20 సంవత్సరములుగా ట్రాన్స్‌జార్డాన్, సౌదీఅరేబియా పాలకులకుమధ్య స్పర్ధలుండెను.

"మేము మనుగడకు ముప్పువాటిల్లకుండా ఆత్మరక్షణ చేసికొనుటకు, పాశ్చాత్య రాజ్యముల ప్రోత్సాహంతో రాజ్యముల ప్రోద్బలంతో యూదులు ప్రారంభించిన తిరుగుబాటును అణచుటకు, అరబ్ రాజ్యములు ఏకమగుట చరిత్రాత్మక సంఘటన" అని అబ్దుల్లా అనెను.

పాలస్తీనాలో యుద్ధరీతిమీద ప్రారంభమై ఐదునెలలుకాగా నేటికి పాలస్తీనా అంతటా ప్రశాంతముగా నుండెను.

బెర్నాడోట్ ప్రకటన

"అరబ్ లీగ్ నాయకులతో పైరోజులో విషయపరిశీలన సమాలోచనలు జరిపితిని. పాలస్తీనా మధ్యస్థపరిశీలనమార్గమును, పరిష్కారానికు సూచనలను సూచించుచూ యూనైటెడ్ నేషన్సు సమాచారమును అరబ్బులు నాకు నివేదించిరి. ఈజిప్టియన్ లెబనీస్ ప్రధానులతోకూడిన అరబ్ లీగ్ ఇంటర్‌వ్యూలో నన్నుకు అరబ్ నాయకులను నా ఆధిపత్యమునుండి నుండెను. వీరు రాబోయేదీలలో వచ్చే సమావేశం జరుగనున్న శాంతిసమావేశములలో పాల్గొని మాతోనాలు సహకరించి పని చేయుదురు" అని బ్యూరాబ్యమతి మధ్యవర్తి బెర్నాడోట్ ప్రకటించెను. "యూదులుకూడా తమతమప్రతి కొంచెం నష్టములను తగ్గించుకోవలసి వుండెను. తేలు [illegible]

కెయిరో, జూన్ 16: ఈజిప్టులో అరబ్ నాయకులతో సమాలోచించినట్లుగానే యూదు నాయకులతోగూడా సమాలోచనలు జరిపెదను. కైరో అవీవ్ నుండి సోమవారము నాకు రోడ్సుద్వీపానికి వెళ్ళెదను." అనికూడా బెర్నాడోట్ తెలిపెను. దక్షిణ పైపైలో పూర్వం బ్రిటిష్ స్వాధీనమందున్న సూడాను శిబిరములు ఆరబ్బులపరం చేయుటకు యూదులు (యూదుగనుకుడా త్రిప్పి ఉల్లంఘన అంటూ) అన్యోన్యతరం తెలిపిన కారణమున, పాలస్తీనా బ్రిటిష్ స్వాధీనాని, సమితి యుద్ధవిరమణ పరిశీలకుడు, యూదు ప్రతినిధి యీ అభ్యంతరం విషయమై పరస్పరం సమాలోచన జరుపుచున్నారు.

"ఏదూరప్రదేశాలకు వెళ్లినా నాదృష్టి భారతదేశంపైనే వుంటుంది"

ఢిల్లీ పురపాలకసంఘ వీడ్కోలు సభలో మౌంట్‌బాటెన్ ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 16: "నా ఉద్యోగ ధర్మాలనుబట్టి నేను ఏ దూరప్రదేశాలకు వెళ్లినా, ఇండియానుండి, న్యూఢిల్లీనుండి వచ్చే వార్తలకొరకు నే నెదురుచూచుచుండును. ఇక్కడి నా స్నేహితులు ఎప్పటి సమాచారము లప్పుడు నాకు తెలియజేసెదరని నేను తలచుచున్నాను." అని భారత గవర్నర్-జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ న్యూఢిల్లీ మునిసిపల్ కమిషనరు నేడు జరిపిన వీడ్కోలు సభలో సమాధానముగా చెప్పెను.

నాను గవర్నర్-జనరల్ పదవిని స్వీకరించి ఇప్పటికంటే చేకూరులో జరిగిన పరిణామములనుగూర్చి చెప్పుచు "మార్చి 1947 నుండి మార్చి 1948 వరకూ ఈ 15 నెలలలో భారతదేశము ముఖ్యముగా ఢిల్లీ నగరము ఎన్నిటిలో అద్భుత సంఘటనలను కన్నారాదూచినది.

ఆగస్టు 15 నాటి స్వాతంత్ర్యోత్సవములు నెత్తురు మరచిపోగలరు? గత ఇప్పటి బయ, ఆగ్రాబయలులో, ఢిల్లీలో జరిగిన పైశాచిక కృత్యములు ఎవ్వరు మర్చిపోగలరు? చివరకు, గాంధీ ఢిల్లీ వీధులలో తన శాశ్వత శయ్యకుకు కొంపోబడిన నాటి దృశ్యములు నెవరు విస్మరించగలరు? అని లార్డు మౌంట్‌బాటన్ ఉద్వేగభరితమైన ఉపన్యాసమిచ్చెను.

"ఆంధ్రరాష్ట్ర విచారణ సంఘ సభ్యులు

భాషారాష్ట్ర పరిశీలకసంఘంలో ఈ క్రింది వారిని సభ్యులుగా నియమించడమైనది.

(1) ఎస్. కే. దార్ (అలహాబాదు హైకోర్టు, రిటైర్డు న్యాయమూర్తి): అధ్యక్షుడు.
(2) డా॥ పన్నాలాల్, సి. ఎస్. ఐ; సి. ఐ. ఇ. (ఇండియన్ సివిల్ సర్వీస్ రిటైర్డు ఉద్యోగి) సభ్యుడు.
(3) జగత్ నారాయణలాల్ (రాజ్యాంగపరిషత్తు సభ్యుడు) సభ్యుడు.
(4) బి. సి. దెనర్జీ (చీఫు అకౌంటెంట్ జనరల్) సెక్రటరీ.

ప్రాంతీయ సహాయసభ్యులు:

చెన్నరాష్ట్రం

(1) డా॥ ఎం. బి. రామకృష్ణరావు (మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు). [ఆంధ్ర]
(2) టి. ఏ. రామలింగం చెట్టియార్ (భారతరాజ్యాంగ పరిషత్తు సభ్యుడు) [తమిళ]
(3) నారాయణమీనన్ (మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు: పాల్గొంటారు) [కేరళ]
(4) కేరూరి సుబ్రహ్మణ్యం, బళ్లారి [కర్ణాటక]

బొంబాయి:

(1) కే. ఎం. మున్షీ (రాజ్యాంగ పరిషత్తుసభ్యుడు) [గుజరాత్]
(2) ఆర్. ఆర్. దివాకర్ (రాజ్యాంగపరిషత్తుసభ్యుడు) [కర్ణాటక]
(3) కె. బి. పటాస్కర్ (రాజ్యాంగపరిషత్తుసభ్యుడు) [మహారాష్ట్ర]

సి. పి. బీరార్

(1) టి. ఎల్. విజోడీ (నాగపూర్ హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి) [మహారాష్ట్ర]
(2) గోపాలరావు ఎర్వాల్కర్ (అడ్వకేట్ నాగపూర్) [మహారాష్ట్ర]

జాతీయపతాక ఉపయోగంపై భారతప్రభుత్వవిధి నియమాలు

ప్రతిష్ఠకు భంగం రాకూడదని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 16: భారత జాతీయ పతాకమును ఒకనియమంగాని సమయంగానిలేకుండా, ఎవరిష్టమువచ్చినట్లు వారు ఉపయోగిస్తూ దాని మర్యాదకు భంగంకలిగింపకుండా ఉండేందుకు భారత హోమ్ శాఖవారు ఈక్రింది ప్రకటన చేయుచున్నారు.

"స్వాతంత్ర్య మురపు రోజులలో జాతీయపతాకము అన్ని సమయములలోనూ వాడబడినా ఫరవాలేదన్నప్పటికీ, స్వాతంత్ర్య మువచ్చిన తరువాత దానివాడకములో, ఇతర దేశముల లోనే మనమూ కొన్ని నియమములను పాటింపవలసియున్నది.

గవర్నరులైన, కార్యదర్శులైన, పతాకము పెరుగు పేయిలకు ప్రభుత్వము కొన్ని నియమములను చేసినది. కోర్టులు, సర్క్రీటు హౌసులు, కార్యాలయములు, కలెక్టరు ఆఫీసులు, జైళ్లు, పోలీసు స్టేషనులు, మునిసిపాలిటీలు, పరిషత్తులందలి కొన్ని ప్రత్యేక స్థలములందు, రాష్ట్రీ, కేంద్ర ప్రభుత్వమంత్రుల గృహములు, విధి కమీషనర్లు, రాజప్రముఖులు మున్నగువారి భవనములపైన పతాకము అన్ని సమయములందు ప్రతిష్ఠించుటలో వచ్చును. గవర్నరుకూ, గవర్నరు-జనరల్‌కూ వారి ప్రత్యేక పతాకములుండును. కోర్టులు, సభా, విమానదళములు పతాకముపయోగించుటకు ప్రత్యేక నియమములున్నవి.

స్వాతంత్ర్యదినము, జాతీయవారము, జనవరి 26, గాంధీజీ జన్మదినము, యితర జాతీయ పర్వదినములలో పతాకము నుపయోగించుటకు ప్రజలందరికి స్వేచ్ఛ గలదు.

జాతీయపతాకము పేరుతో ప్రకటనలు ప్రింటు చుక్కలు, పతాకము, వస్త్రము మున్నగువాని చేయుట కనుగుణంగా [illegible] ఇంపజేయరాదు."

"ఏదూరప్రదేశాలకు వెళ్లినా నాదృష్టి భారతదేశంపైనే వుంటుంది"

ఢిల్లీ పురపాలకసంఘ వీడ్కోలు సభలో మౌంట్‌బాటెన్ ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 16: "నా ఉద్యోగ ధర్మాలనుబట్టి నేను ఏ దూరప్రదేశాలకు వెళ్లినా, ఇండియానుండి, న్యూఢిల్లీనుండి వచ్చే వార్తలకొరకు నే నెదురుచూచుచుండును. ఇక్కడి నా స్నేహితులు ఎప్పటి సమాచారము లప్పుడు నాకు తెలియజేసెదరని నేను తలచుచున్నాను." అని భారత గవర్నర్-జనరల్ లార్డ్ మౌంట్‌బాటెన్ న్యూఢిల్లీ మునిసిపల్ కమిషనరు నేడు జరిపిన వీడ్కోలు సభలో సమాధానముగా చెప్పెను.

నాను గవర్నర్-జనరల్ పదవిని స్వీకరించి ఇప్పటికంటే చేకూరులో జరిగిన పరిణామములనుగూర్చి చెప్పుచు "మార్చి 1947 నుండి మార్చి 1948 వరకూ ఈ 15 నెలలలో భారతదేశము ముఖ్యముగా ఢిల్లీ నగరము ఎన్నిటిలో అద్భుత సంఘటనలను కన్నారాదూచినది.

ఆగస్టు 15 నాటి స్వాతంత్ర్యోత్సవములు నెత్తురు మరచిపోగలరు? గత ఇప్పటి బయ, ఆగ్రాబయలులో, ఢిల్లీలో జరిగిన పైశాచిక కృత్యములు ఎవ్వరు మర్చిపోగలరు? చివరకు, గాంధీ ఢిల్లీ వీధులలో తన శాశ్వత శయ్యకుకు కొంపోబడిన నాటి దృశ్యములు నెవరు విస్మరించగలరు? అని లార్డు మౌంట్‌బాటన్ ఉద్వేగభరితమైన ఉపన్యాసమిచ్చెను.

నేటి నుండి క్రిక్కిరిసిన 2-వ వారము
మదరాసు
సాగర్ & సెలెక్టు
అంజలీదేవి, వరలక్ష్మి, నాగేశ్వరరావు నటించిన
ప్రతిభాశాలి
బాలరాజు (తెలుగు)
ఉల్లాసకరమైన ఆటపాటలతో నిక్కచ్చని కాలక్షేపమునిచ్చుగాథ, చిత్రకళచేత, ప్రజలచేత ప్రశంసింపబడుచు.
మీరు బంధుమిత్ర సహితముగ చూడవలసిన చిత్రము.
ప్రదర్శన వేళలు:
సెలెక్టు: నిత్యము 3 ఆటలు. మ. 2-30, సా. 6-0, రా. 9-45.
సాగర్: చుంగువాలు పరుగు 3 ఆటలు. మ. 2-30, సా. 6-0, రా. 9-45.
బుధ, గురువారములు 2 ఆటలు. సా. 6-0, రా. 9-45.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
1948 సం॥జూన్ 18 శుక్రవారం
శు॥ ద్వాదశి సా 5.37 విశా రా8-23 వర్జ్యం
ప 8 43 • 10-21 కు.
శు॥ త్రయో॥ జూన్ 19 శనివారం
శ॥త్రయో॥ సా 5 30 అనూ రా4-7 వర్జ్యం
ప 7-31 ల 9-10 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
శుక్రవారం

జమీందారీ బిల్లు: సెలెక్టు కమిటీ నివేదిక

పరిహారమిచ్చి పర్మనెంటుసెటిల్మెంటును రద్దుచేసి జమీందారీలపై సర్వాధికారమును సంక్రమింప చేసుకొనుటకు రాష్ట్రప్రభుత్వము తయారుచేసిన బిల్లులో సెలెక్టుకమిటీవారు చాలప్రధానమైన మార్పులను చేశారు. ఇందువలన ప్రభుత్వము ప్రకటించియుండిన బిల్లువలన జమీందారులకు, ఇనాందారులకు సంక్రమింపగల భూమికంటె ఎక్కువభూమి సంక్రమింపగలదు. ప్రభుత్వము స్వాధీనము చేసుకొను ఇతరభూములకు ఇచ్చుపరిహారము మొత్తము కూడ ఇప్పటికంటె కొంత పెరుగగలదు. ఇదేవిధముగనర్వీస ఈనాముల విషయములో కూడ పూర్వము ఉండనట్టి కొత్తసౌకర్యములు కొన్ని ఇప్పుడేర్పడినవి. ఈ సవరణ పొందినబిల్లునురాష్ట్ర శాసనసభలు యథాతథముగ ఆమోదించునా లేక తిరిగి సవరించునా యను విషయమై ప్రస్తుతము ఏమియు చెప్పుట సాధ్యముగాకున్నను సెలెక్టు కమిటీయందు వివిధపక్షముల, వివిధవర్గముల ప్రతినిధులున్నందువలన, ఏకోన్మిది సవరణలతో సెలెక్టుకమిటీ తయారుచేసిన బిల్లునే శాసనసభలు ఆమోదింపవచ్చును.

రివెన్యూ మంత్రి కళా వెంకట్రావుగారు ప్రథమమున ఈ బిల్లును వివరించుచు ప్రస్తుత పరిస్థితుల లోను ప్రభుత్వము చెల్లించవలసిన పరిహారము 10 కోట్లకు మించి ఉండదని. సెలెక్టు కమిటీ సవరణలవలన ప్రభుత్వము ఇచ్చుకొనవలసిన ముదరాముత్తము మరొక [illegible] కోట్లవరకు హెచ్చగలదు. అంతేగాక స్వంత కమతముల నిర్వచనము, లంకల [illegible]ముల విషయములో [illegible] చిన్నటలో కూడ సెలెక్టు కమిటీవారు చేసిన సవరణలు జమీందారులకు, ఈనాందారులకే అనుకూలముగనున్నవి. స్వంత కమతములు, ఇత్యాది మినహాయింపుల వలన [illegible] సెలెక్టుకమిటీ శాసనము [illegible]న్నదేగాని, ఆ విధానము [illegible] రుగుటలేదు. భూమిదున్న రైతులకు, రైస్తు పుచ్చుకొను ప్రభుత్వమునకును [illegible] [illegible] ఉండరాదను [illegible] శాసనము చేయబడుట [illegible] సహాయింపులకు [illegible] విధా[illegible] యు [illegible] ఈ శాసనము [illegible]

వలన రైతాంగసమస్యలు కొంతవరకే పరిష్కారమగుచున్నది. అయితే వివిధరకముల భూమిఅమరకపు పద్ధతులుపోయి రాష్ట్రమంతట ఒకేవిధమైనభూమి అమరకపు విధానము ఏర్పడును. త్వరలోనే ఈ విధానమును సంస్కరించుటకు "సమగ్రభూమి శాసనము" ను చేయవలసియుండును.

పట్టాల నిచ్చుటలో జమీందారీ, ఇనాందారీ రైతులమధ్యనే కొన్నితేడాలు ఏర్పడినవి. శిస్తు బకాయిలక్రింద జమీందారులు తమ భూములను కోల్పోయిన, తిరిగి వారికాభూములు సంక్రమించును గాని, ఈనాం రైతులకు మాత్రము అట్టి అవకాశములేదు. ఇదేవిధముగ లంకభూముల విషయములోనూ, జమీందారు సాగుచేయక పోయినను, అది రైత్వారీ భూమి అయినను, కేవలము 1939 నుండి తన ఆక్రమణలోనే ఉన్న ఆ భూమికి జమీందారుకే పట్టా ఇవ్వవలెనని సెలెక్టుకమిటీ సూచించినది. ఈ సవరణ అంత ప్రశంసింపతగినదిగాదు. జమీందారులకు, ఈనాందారులకు చెల్లింపవలసిన పరిహారమును హెచ్చించినను, ఈవిధముగ రైతులకు సంక్రమింపవలసినభూములను జమీందారునకే సంక్రమింప చేయుట గర్హింపతగ్గది. ఈ శాసనము ద్వారా మరికొంత భూమిని స్వంత కమతముగ ప్రకటించుట జరిగినది.

సెలెక్టు కమిటీ శాసనమును సంస్కరించి సాఫీగా చేయుటకు బదులు ఆ శాసనమును మరింత క్లిష్ట మొనర్చినది.

ఇట్టి లోపములు మరికొన్ని బిల్లునందు కలవు. రాష్ట్ర శాసనసభలు ఇట్టి సవరణలను పరిశీలించి సాధ్యమైనంత వరకు అసంబద్ధమైన అంశముల తొలగించి, శాసనమును సంస్కరింపవలెను.

కాశ్మీర్ ఉపసంఘం

తాత్కాలిక అధ్యక్షుడుగా అమెరికా ప్రతినిధి యెన్నిక

జెనీవాలో రెండవ సమావేశం

[illegible], జూన్ 16: ఇండియా పాకిస్తానుల తగాయిదా తీర్చుటకై బహుకరు ప్రతినిధులతో, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి యేర్పాటు చేసిన కాశ్మీర్ ఉపసంఘమునకు తాత్కాలిక అధ్యక్షుడుగా అమెరికా ప్రతినిధి కె. జె. హాడ్జెల్ నేడు ఎన్నిక అయినారు. ఉపసంఘ శాశ్వత అధ్యక్షుడు రేపు శుక్రవారం నాడు ఎన్నికకలుగును. కాశ్మీర్ ఉపసంఘం నేడు జరిపిన రెండవ సమావేశము సహకారపూర్వకమైనదని. సభ్యులందరు [illegible] సమావేశ మిరియే. కొలంబియా ప్రతినిధి ఆలన్ [illegible] లండన్ నుండి [illegible] మాట తప్పక [illegible] నిండివున్నవి."

రైల్వేపనివారికి రాజాధ్యక్ష నిర్ణయాల వర్తింపు

భారత ప్రభుత్వ సమ్మతి

[illegible], జూన్ 1: [illegible] విభ్రాంతి, కలకలముల్నుకు విషయములలో రైల్వే పనివారికిని, రైల్వే [illegible] కును యేర్పడ [illegible] న్యా॥ రాజాధ్యక్షుడు గావించిన నిర్ణయమును ఇండియా ప్రభుత్వమువారు అంగీకరించిరని ఇండియా ప్రభుత్వ కార్మికశాఖవారు ప్రకటించుచున్నారు. [illegible] మంత్రి [illegible] ప్రభుత్వ [illegible] ప్రతినిధుల [illegible] అనుకూలముగ [illegible] 10 [illegible] ప్రచురింపబడుచున్నవి.

(యు. పి.)

ఇండోనీషియాలో ప్రతిష్టంభన

సంప్రదింపులకు డచ్చి నిరాకరణ

బటేవియా, జూన్ 16: ఇండోనీషియా రిపబ్లిక్‌తో గత 6 నెలలనుండీ, ఐక్యరాజ్యసమితి మధ్యవర్తి సంఘ ఆధ్వర్యాన జరుగుచున్న సంప్రదింపులను డచ్చివారు ఈ వేళ నిలుపుచేశారు. పరిష్కారానికి మధ్యవర్తిసంఘం చేసిన సూచనలను వారు తోసివేశారు. రహస్యంగా ఉంచవలసిన ఆ ప్రతిపాదనలను మధ్యవర్తిసంఘంలో అమెరికా ప్రతినిధిఅయిన ట్యుబోయ్ పత్రికలకు ఇవ్వటమే దీనికి కారణమని డచ్చివారు అన్నారు కాని ఆయన తాను చటువంటి పనేమీ చేయలేదని ఈ వేళ ప్రకటించాడు. మధ్యవర్తి సంఘ ఆధ్వర్యాన సంప్రదింపులను ఈ నెలంతో ఆపివేసి, డచ్చి గవర్నర్ జనరల్, రిపబ్లిక్ ప్రధాని డా॥ హట్టాతో వేరే పరిష్కారం చేసుకోవలెనని వేరే ప్రయత్నిస్తున్నాడు! వీరి సంప్రదింపులు అప్పుడే ఆరంభమైనవి. (ప్రతిష్టంభనకు ప్రధానకారణం మధ్యవర్తి సంఘ సూచనలు డచ్చివారికి రుచింపక పోవటమేనని దీనివల్ల స్పష్టపడుచున్నది.

హేగ్ నుండి డచ్చి ప్రభుత్వవార్త ఈ విధంగా తెలియజేస్తున్నది: "ఇంతకు ముందు ఉభయపక్షాలూ చేసుకున్న ఒడంబడిక (రెన్విల్ ఒడంబడిక) లోని అనేక అంశాలకు భిన్నంగా మధ్యవర్తి సంఘ సూచనలు ఉండటంవల్ల డచ్చివారు సంప్రదింపులను ఆపివేశారు. మధ్యవర్తి సంఘం, ఎవ్వరూ అడగనిదే, సూచనలను చేసి పరిష్కారావకాశాన్ని చెడగొట్టినది."

అమెరికా ప్రతినిధి ట్యుబోయ్ ప్రతిపాదనలను బయటపెట్టటం నిజమయితే డచ్చివారు సబబుగానే ప్రవర్తించారని పెజ్జియం ప్రతినిధిడచ్చివారికి పక్కాశాంతి వేశాడు.

తిరిగి భద్రతామండలికి?

డచ్చి గవర్నర్ జనరల్ వాన్‌మూక్, రిపబ్లిక్ ప్రధాని హట్టా, ఈవేళ గంటన్నరసేపు సంభాషించారు. మీద తిరిగి రేపు సమావేశమవుతారు. డచ్చి ఆధ్వర్యాన నున్న ఇండోనీషియా ఫెడరల్ ప్రభుత్వంలో ఎక్కువ శాఖలను ఇస్తాననీ, రిపబ్లిక్ ఆ ఫెడరేషన్‌లో జేరవలెననీ, వాన్ మూక్ హట్టాకు ప్రతిపాదించ వచ్చునని బటేవియాలో విశ్వసనీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నారు. ఈవేళ జరిగిన సంప్రదింపులను పట్టి సంప్రదింపులు భగ్నం అయేటట్లు కనిపిస్తున్నదనీ, అది జరిగితే ఈ సమస్యను తిరిగి భద్రతామండలికి నివేదించవలసి వస్తుందనీ వారు అంటున్నారు.

రిపబ్లిక్ నైఖరి

మధ్యవర్తిసంఘ సూచనలను తోసిపుచ్చి, ఆ సంప్రదింపులను నిల్పించవలెననే ఉద్దేశంతో డచ్చివారు హట్టాతో సంప్రదింపులను ప్రారంభించారనీ, కాని డా॥ హట్టా మధ్యవర్తిసంఘ ఆధ్వర్యాన జరిగిన ప్రతిపాదనలను తోసిపుచ్చటానికి ఎంత మాత్రమూ అంగీకరించనని, ఒక రిపబ్లిక్ ప్రకటన తెలియజేస్తున్నది.

రిపబ్లిక్ ప్రచారశాఖా మంత్రి డా॥ సుహామర్ నజీర్ ఈ క్రింది ప్రకటన చేశారు: "ఆహార సరఫరా విషయమై రెండవసారిమే మాతో చేసుకున్న ఒడంబడికను డచ్చివారు అకస్మాత్తుగా భగ్నం చేశారు. రెన్విల్ ఒడంబడిక అంటే రిపబ్లిక్ ఖండాంతరాలు భగ్నమైనట్టే అని డచ్చివారు భావించేట్లయితే మేము మా సర్వశక్తులతోనూ దానిని ప్రతిఘటిస్తాము. ఇండోనీషియా సమస్య పరిష్కారం కావటానికి డచ్చివారు ఇంతవరకు ఒక్క పని అయినా చేయలేదు. యుద్ధవిరమణ [illegible] నెలలయినా వాణిజ్య సంబంధాలు మాత్రం సాధారణస్థితిలోకి రాలేదు. [illegible]

(యు. ప్రె.)

నైజాం సమస్యపై రాయబారాల భగ్నత: భారతప్రభుత్వ అవసర సమావేశ

హైద్రాబాద్ సమాధానం ఢిల్లీ అధికారవర్గాలకు అందింది

న్యూఢిల్లీ, జూన్ 16: ఇండియా-హైదరాబాదు రాయబారములు భగ్నమై పోయినట్లే ఎంచవచ్చును. అయితే రాయబారముల నిక శాశ్వతంగా భూస్థాపన చేసినట్లు పరిగణించవచ్చునా లేక మళ్లీ ప్రాణప్రతిష్ఠచేసి పునరుద్ధరించటానికి ఏమైనా అవకాశం ఉన్నదా అన్న విషయమై అధికారరీత్యా 'వైద్యుని' ప్రకటన వెలువడేవరకూ ఓపికపట్టడం మంచిది.

హైద్రాబాదు రాయబారములలో ఏర్పడిన నూతన పరిణామమును చర్చించుటకు అధినివేశప్రభుత్వం రేపు సమావేశమగును. ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ రేపు అవరాష్ట్రం పత్రికాప్రతినిధుల సదుపాయం ఉరిపి ఈ విషయమై ఒక ప్రకటన చేయగలదని తెలియుచున్నది.

హైద్రాబాదు ప్రభుత్వ ప్రత్యుత్తరం

ఇండియాప్రభుత్వంవారు తయారుచేసిన ఒడంబడిక ముసాయిదాపై హైద్రాబాదు ప్రభుత్వంయొక్క మనోభావములను అభిప్రాయములను వివరించుచూ సంస్థాన ప్రధానమంత్రి మీర్ లాయికాలీగారు ఇండియా ప్రభుత్వమునకు ఒక సందేశమును పంపియుండిరి; ఈ సందేశము న్యూఢిల్లీలోని ప్రభుత్వాధికారులకు నిటి రాత్రి అందినదని విశ్వసనీయముగా తెలియవచ్చినది.

లాయికాలీగారు తమ సందేశమును సంస్థానశాఖకుగాక ఎత్తా ఎకిన లార్డ్ మౌంట్‌బాటెన్ చిరునామాకే పంపిరనికూడ తెలియుచున్నది. ఇండియాప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకూ, హైదరాబాదుప్రభుత్వం తన ప్రత్యుత్తరంలో సూచించిన సవరణలకూ ఎక్కడ పొందికలేదనీ, హైద్రాబాదుతో, లాయికాలీ సూచించిన సవరణలకు లోబడి, ఒడంబడిక చేసుకొనే అవకాశం ఏ మాత్రములేదనే చెప్పవచ్చుననీ, బిషయణ్ణాలు అరమరలేకుండా ఒప్పుకుంటున్నారు.

రాయబారముల వళ దాటిపోయిందని అధికార వర్గములలో సైతం వ్యాఖ్యానము జరుపబడుచున్నది. అయితే రాయబారముల వైఫల్యముగూర్చి అధికారులు విచారపడుచున్నారనడంకన్న ఆశ్చర్యము సంతోషము పడుతున్నారంటే ఎక్కువ సమంజసంగానూ యథార్థంగానూ ఉంటుంది. ఎంతో బాధ్యతతోనూ చిత్తశుద్ధితోనూ చేసిన ఈ ప్రతిపాదనలను హైద్రాబాదు ప్రభుత్వం నిర్మొహమాటంగా ఎలా నిరాకరించ గలిగినదా అని విస్మయమూ, భారతప్రభుత్వం నైజాం దెబ్బకింపులకు లొంగిపోయిందని ప్రజలచేత మాటపడవలసిన అవకాశం తప్పిందిగదా అన్న సంతోషమూ అందరిలోనూ కనిపించుచున్నది.

రాయబారములు 'ఇంచుమించు' విఫలమై పోయినవని అందరూ ఏకవాక్యతగా అంగీకరించు చున్నప్పటికీ, ఈ అంధకారంలోనే ఒకటిరెండు ఆశాకిరణాలు ఇంకా తెలుకు గోచరించుచున్నవని కొందరు చెప్పుచున్నారు. ఇండియాప్రభుత్వంతో పోలైనంత లాఘవాటి సంస్కారం చేసుకొనవలెనని నైజాం ఇలా చివరికి చేయగలిగాడు అనుకొనుచున్నారనీ, ఇండియా ప్రభుత్వం ఇక ఏ మాత్రమూ కదిలేదిలేదని తెలిసి లొంగాడనీ, నిజాం ప్రభుత్వం తంతుబాకు లాంటిదనీ, కొందరు నమ్మకముగా చెప్పుచున్నారు.

నైజాం రాజ్యాంగ సలహాదారైన సర్ వాల్టర్ మాంక్టన్ ఇవాళరాత్రి న్యూఢిల్లీ నుండి హైదరాబాదుకు విమానములో పోయారు. ఇండియా ప్రభుత్వము యొక్క అభిప్రాయములు సర్ వాల్టర్‌కు స్పష్టముగానూ విపులముగానూ తెలియజేయబడినవనీ, సర్ వాల్టర్ నైజాం కూ హైదరాబాదు మంత్రివర్గమునకూ ఇండియా ప్రభుత్వముయొక్క నైజాంపై విశదీకరించి, ప్రస్తుత పరిస్థితిలో నైజాంనేయదగిన కర్తవ్యమేమి అని సలహా యివ్వగలడనీ తెలియుచున్నది. మాంక్టన్ హైదరాబాదునుండి ఇక మళ్లీ ఢిల్లీకి తిరిగిరాడనీ, అక్కడ్నుంచి ఆయన ఎక్కడికో [illegible] లండనుకు విమానంలో తిరిగి వెళ్లిపోవునీ తెలియుచున్నది.

హైదరాబాదు పరిస్థితిని చర్చించుటకై ఇండియా ప్రభుత్వ మంత్రివర్గం రేపు ప్రొద్దున జరపదలచిన సమావేశమును మరికొన్ని గంటలు వాయిదావేయుటకు నిర్ణయించవచ్చును. ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు రేపు సాయంత్రం పత్రికాప్రతినిధుల సమావేశం జరుపునని అనుకొనుచున్నారు. ఈ సమావేశములో ప్రధాన మంత్రి, ప్రస్తుత రాయబారములలో ఏర్పడిన విచిత్రపరిణామములు క్రమముగా వివరించి, భారత ప్రభుత్వం తీసుకున్న చేసిన ఒడంబడిక ముసాయిదానూ ప్రకటించునని అనుకొనుచున్నారు. సంప్రతింపుల వైఫల్యం వల్ల విభ్రమజనకమైన తక్షణ పర్యవసానములేమీ సంభవించక పోవచ్చునని విషయజ్ఞులు అభిప్రాయపడుచున్నారు. అయితే, పరిహార్దు ప్రాంతములలో శాంతిభద్రతల రక్షణకు అధిక వేళ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నమాట మాత్రం నిస్సంశయం; భవిష్యత్కార్యక్రమం ఉత్తర పరిణామములమీద ఆధారపడి ఉంటుంది.

ఇండియా ప్రభుత్వ కనీస ప్రతిపాదనలకు నైజాం సవరణలు

హైద్రాబాదు, జూన్ 16: హైద్రాబాదు మంత్రివర్గము ఇవాళబ్రొద్దున సమావేశమై దమారమ గంటన్నరసేపు చర్చలు జరిపినమీదట, ఇండియాప్రభుత్వము ప్రతిపాదించిన ఒడంబడిక ముసాయిదాను యథాతథముగా స్వీకరించగూడదని నిర్ణయించెను. భారతప్రభుత్వముయొక్క ఒడంబడిక ముసాయిదాకు హైద్రాబాదుమంత్రివర్గము కొన్ని సవరణలు సూచించెనని తెలియుచున్నది. ప్రధానమంత్రి మీర్‌లాయికాలీ మంత్రివర్గం సూచించిన ఈ సవరణలను, తంతిద్వారా సర్ వాల్టర్ మాంక్టన్‌కూ ఉపప్రధాని పింగళి వెంకట్రామారెడ్డిగారికి తెలియజేయనున్నాడు. (హైద్రాబాదునుంచి ప్రత్యుత్తరంకొరకు నిరీక్షిస్తూ కిటికీలూ అప్పటికింకా ఢిల్లీలోనే కాచుకొనిఉన్నారు) హైద్రాబాదు మంత్రివర్గం సూచించిన ఈ సవరణలు ఇండియాకు అంగీకారయోగ్యం అయేపక్షంలోనే, సమావానం కుదురుటకు ఏమైనా అవకాశం ఉన్నదని తెలియుచున్నది. మాంక్టను, వెంకట్రామారెడ్డిగారు ఈ సవరణలపై ఇండియా ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుదురు. మంత్రివర్గసమావేశం జరుగుటకు పూర్వం ప్రధానమంత్రి, విదేశాంగ వ్యవహారమంత్రి అయిన నవాబ్ మోయిన్ నవాజ్ జంగ్ నైజాంను దర్శనము చేసుకొనిరి. ఇండియాప్రభుత్వ ప్రతిపాదనలకు మంత్రివర్గం సూచించిన సవరణ లేమిటో హైద్రాబాదు అధికారులు పైకిటి పొక్కనివ్వడం లేదు. అసలు కూలంగా ఒడంబడిక యావత్తూ హైద్రాబాదు ప్రభుత్వమునకు నచ్చలేదనీ, మాత్రములమాట అటుంచి ముఖ్యంగా ఒడంబడిక రచనలో వాడిన పదజాలము మరీ అసంతృప్తికరంగా ఉన్నదనీ తెలియుచున్నది. ముసాయిదాలో కొన్నికొన్నిచోట్ల భారత ప్రభుత్వం ప్రయోగించిన వాక్యాలు సంకిష్టంగా, ఎటుపడితే అటు అర్థంతీయడానికి వీలైన పద్ధతిలో ఉన్నదని అధికారవర్గములు భావించుచున్నవి.

సంస్థానం చేరకవిషయంలోనే కాకుండా ఆంతరంగిక పరిపాలనకు సంబంధించిన కొన్ని అంశములలోకూడా ఇటువంటివిగల వైనపదజాలమే ప్రయోగించబడిందనీ, ఆ యాఅంశములకు భారతప్రభుత్వము చేసే అర్థకల్పన ఏమిటో ముందుగా తెలుసుకొనదలచిరనీ తెలియుచున్నది.

ఒకవేళ, రాజ్యాంగపరిషత్తులో ముస్లిమేతరులకు అధిక సంఖ్యాబలం ఉండవలెనన్న ప్రతిపాదన, క్లిష్టపాట్ జటిలతకు దారితీయకుండ సవరించవలసిన కొన్ని ఏర్పాట్లు వీటి విషయమూడా హైద్రాబాదు ప్రభుత్వం తీవ్ర అసమ్మతి కన్పబరచినట్లు తెలియుచున్నది. మంత్రివర్గ సమావేశానంతరం ఇన్లకు వెళ్లినవారు కొందరు మజ్లిస్ మంత్రులు నాకు ఎదురైనారు. వారు బలికిపోయినవారన్నట్లుగా పెద్ద నిట్టూర్పువిడిచి, మహా ఆనందంతో "స్వరాజ్యం వచ్చాకాయిపోయిందని అన్నారు. కాని మంత్రివర్గము లోని అధికారపక్షపు సభ్యులు మాత్రం అంత విరాజనకంగా మాటలాడలేదు. హైద్రాబాదు నాచించిన సవరణలకు ఇండియా ప్రభుత్వము సుముఖమా అంగీకరింపదని తెలిపోతేనేగాని న్యూఢిల్లీ నుండి మౌంట్‌బాటెన్ వెంకట్రామారెడ్డిగారలు హైద్రాబాదుకు తిరిగిరారనీ, ప్రస్తుతస్థితిలో రాయబారములు భగ్నమైపోయినవనడం అసందర్భమనీ పత్రికా విలేఖరులతో ప్రసంగించుచూ వారు చెప్పిరి. ఇండియా ప్రభుత్వము దగ్గుండి ప్రత్యుత్తరం వచ్చిన తరువాతగాని రాయబారములగూర్చి అధికారరీత్యా ప్రకటన వెలువడే అవకాశం లేదని ఒక ప్రభుత్వ ప్రతినిధి చెల్లడించెను. హైదరాబాదు ప్రభుత్వమునకూ ఇండియాప్రభుత్వమునకు ముఖ్యముగా మూడు అంశములపై అభిప్రాయ భేదములు ఉన్నవని ఒక ఉన్నతాధికారి తెలియజేసెను.

ఆంతరంగిక పరిపాలనకూ రాజ్యాంగ పరిషత్తు స్థాపనకూ సంబంధించిన ఒక క్లాజును సంస్థానశాఖవారు ఒడంబడిక ముసాయిదాలో రహస్యముగా అక్షరునిమ్మమున చేర్చిరని హైద్రాబాదు అధికారవర్గములు ఆరోపణ చేయుచున్నవి. హైద్రాబాదుకు తిరిగివచ్చిన తరువాతగాని ప్రధాన మంత్రి ఆ క్లాజును చూచలేదని వారు చెప్పుచున్నారు. ఇక పోతే, ఉభయపక్షములకు ఒడంబడికకు సంబంధించి ఉత్తరోత్తరా ఏవైనా వివాదాలు వచ్చినచో, వాటిని మధ్యవర్తి పరిష్కారమునకు అప్పగించవలెనని హైద్రాబాదు రాయబార వర్గం ప్రతిపాదనచేయగా, ఇండియా ప్రభుత్వంవారు ఒడంబడిక ముసాయిదాలో ఆ క్లాజును చేర్చుటకు నిరాకరించిరట. ఎనుమతి దినుమతి విధానమును యథేచ్ఛగా నిర్ణయించుకొను స్వాతంత్ర్యము హైద్రాబాదుకు ఇవ్వలేదన్నది మూడవ ఆక్షేపణ. లాయికాలీగారు మౌంట్‌బాటెన్‌కు పంపిన సందేశములో ఈ మూడు అంశములపై హైద్రాబాదు ప్రభుత్వము యొక్క అభిప్రాయములను వెల్లడించి వాటికి సవరణలను సూచించిరని తెలియుచున్నది. గవర్నర్ జనరల్ దగ్గరుండి దీనికి ఏమి ప్రత్యుత్తరము వచ్చునోయని ఇక్కడ అందరూ ఆతురతతో నిరీక్షించుచున్నారు.

ఢిల్లీకి మాంక్టన్ తిరుగుప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 17: నైజాంరాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ ఈరాత్రి (నడిజామున 1 గంటకు) ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు ప్రయాణమై వెళ్లాడు. నైజాం విదేశాంగశాఖ కార్యదర్శి జహీర్ అహమ్మద్ కూడా మాంక్టన్‌తోపాటు బయలుదేరాడు. సర్ వాల్టర్ ఈ సాయంత్రంగాని, రేపుగాని తిరిగి న్యూఢిల్లీకి వస్తాడని ఇక్కడ హైద్రాబాద్ వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారత ప్రభుత్వప్రతిపాదనలలో ద్వంద్వార్థాలు చెప్పడానికి వీలున్నదన్న అంశాలపై నైజాంకు, ఆయన మంత్రివర్గానికి పూర్తిగా నచ్చచెప్పడమే మాంక్టన్ హైద్రాబాద్ వెళ్లడంలో ఉద్దేశమని తెలుస్తున్నది.

నైజాం ఉపప్రధాని పింగళి వెంకట్రామారెడ్డిగారు ఇంకా ఢిల్లీలోనే వున్నారు.

ఈ సాయంత్రంలోపుగా భారత మంత్రివర్గం నైజాంసమస్యపై చర్చిస్తుంది. మాంక్టన్ హైదరాబాద్ చెల్లినతర్వాత నైజాంరాష్ట్రంనుంచి ఈ మధ్యాహ్నం 2 గం॥ వరకూ ఏవిధమైన జవాబురాలేదు.

గఫార్ ఖాన్ అరెస్టు: బొంబాయి వ్యాపారస్థుల నిరసన

బొంబాయి, జూన్ 17: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారిని పాకిస్థాన్ రాష్ట్రప్రభుత్వము అరెస్టు చేసినందుకు ఆక్షేపణ సూచకంగా బొంబాయిలో వెండి బంగారు లోహాల మార్కెటును, స్టాక్ ఎక్స్ఛేంజి మార్కెటును నేడు మూసివేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు సభ్యులుగ గౌ॥ బి. గోపాలరెడ్డిగారిని గవర్నరుగారు నామినేటు చేసిరి.

కీ॥ శే॥ మద్దిపెంకటరంగయ్యగారు

నుంటూరు, జూన్ 17: గుంటూరు కాంగ్రెసు ప్రముఖుడు, శ్రీ మద్దిపెంకటరంగయ్యగారు నిన్నరాత్రి 7 గంటలకు మరణించిరని టెల్పుటకు విచారించుచున్నాము.

పొతాన్ జోసెఫ్‌గారికి భార్యా వియోగం

దేవ్వపట్నం, జూన్ 17: ప్రభ్యాత పత్రికారచయిత అయిన పొతాన్ జోసెఫ్‌గారి భార్య అనీబోడీగారు నిన్న ఉదయము ఆకస్మాత్తుగా మరణించినదని తెల్పుటకు విచారించుచున్నాము.

పశ్చిమజర్మనీ భవిష్యత్తు

లండన్ నిర్ణయానికి ఫ్రాన్సు ఆమోదం

పారిస్, జూన్ 17: పశ్చిమజర్మనీ భవిష్యత్తును నిర్ణయించుచూ, అరు పాశ్చాత్యరాజ్యములు లండన్‌లో తయారుచేసిన ఒడంబడికను, వాషింగ్టన్‌లో తీర్మానం చేసిన తరువాత ఫ్రెంచి నేషనల్ ఎసెంబ్లీ ఆమోదించెను. నేషనల్ ఎసెంబ్లీ యీ ఉదయం ఒడంబడికపై ఓటింగ్ జరిగెను. ఒడంబడికకు ఆమోదించవలెనను తీర్మానమునకు అనుకూలము 297 ఓట్లు, ప్రతికూలము 289 ఓట్లు వచ్చినవి. లండన్ సమాలోచనల పర్యవసానముగా జర్మనీ భవితవ్యమునకు సంబంధించి తయారైన ఒడంబడికలను అమలుజరుపు విషయంలో, యితర ప్రభుత్వములతో కలసి ఫ్రెంచి ప్రభుత్వము సవరించవలెనని, సూచించుచూ, ఎసెంబ్లీలోని మెజారిటీ పక్షముల వారు యీతీర్మానమును ప్రతిపాదించిరి. ఈతీర్మానము సుదీర్ఘమై రెండు భాగములుగా నున్నది. లండన్ ఒడంబడిక ప్రతిపాదనలను ఫ్రాన్సు మోదించవలెనని లేనియెడల పాశ్చాత్యరాజ్యముల మైత్రి సంబంధములు చెడిపోవునని, వీటి సన్నిహిత సహకారమే శాంతి సాధనకు తగినమార్గమని తీర్మానములో హెచ్చరించబడెను.

ఈదినమ నడహరించి సాధారణ మరతులలో వేటికైనా భంగకరంగా ఉండే నిర్ణయములు జరిగినట్లయిన వెంటనే ఆనిర్ణయములను ఎసెంబ్లీకి తెలియజేసినదని ప్రభుత్వం హామీ యిచ్చినటు తీర్మానం 2 వ భాగంలో తెలుపబడెను.

(1) రుర్ ప్రాంతంలోని ప్రధాన పరిశ్రమలను, గనులను అంతర్జాతీయాధిపత్యం క్రింద ఉంచుట.

(2) ఈ ప్రాంతంలోని గనులను పరిశ్రమలను నిర్వహించే అధికారాలు హక్కు అంతర్జాతీయ అధికారులకే ఉండవలెను.

(3) ఫ్రాన్సు భద్రతకు ముప్పు ఉండదని, జర్మనీనుండి తనకు రావలసిన యుద్ధనష్టపరిహారం ఫ్రాన్సు పొందగలదనిహామీ యివ్వవలెను.

(4) జర్మన్ ప్రభుత్వం సర్వాధికార సమన్వితమైన ప్రభుత్వంగా తయారయ్యే ప్రమాదమును నివారించవలెను.

(5) జర్మనీ సమస్యపై అగ్రరాజ్య చతుష్టయ ఒడంబడికను సాధించుటకు ప్రయత్నము కొనసాగవలెను.

(6) పరోపా ఆర్థిక రాజకీయ పునరుద్ధరణ కృషి యితోధికం కావలెను."

ప్రధాని ప్రకటన

పరోపా పునరుద్ధరణ కృషికి చేయదగా తగా ఉండే జనులు, జర్మనీ ప్రస్తుతం అన్ని రాజ్యములకు భారంగ ఉన్నదని జర్మనీ సమస్యా పరిష్కారమును వాయిదా వేయుటవలన ప్రయోజనమేమీ ఉండదని, ఫ్రెంచి ప్రధాని రాబర్ట్ షూమన్ అనెను.

బస్సు ప్రమాదం

15 మందికి తీవ్రగాయాలు

నగర, జూన్ 16: గతరాత్రి 8 గంటలకు పుత్తూరునుంచి నాగలాపురం వెళ్లుచున్నబస్సు నారాయణవనం సమీపమున ఒకచింతచెట్టుకు ఢీకొని బోల్తాపడెను.

డ్రైవరు తలమీద తీవ్రమైన గాయాలు తగిలినవి. ప్రయాణికులలో 14 మందికి కూడ బలమైనగాయాలు తగిలినవి. వీరిలో 5 గురు పరిస్థితి ప్రమాదకరంగా నున్నది.

ప్రమాదం జరిగినదగ్గరకు పోలీసు అధికారులు వెళ్లి గాయపడినవారి నందరినీ ప్రత్యేక బస్సులో పుత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి చికిత్స చేయించుచున్నారు. (స్వ. వి.)

కొప్పర్తిలో అగ్నిప్రమాదం

ఒక బాలిక మరణం

కడప, జూన్ 13: ఈ తాలూకా కొప్పర్తి గ్రామంలో యీనెల 7 న అగ్నిప్రమాదం సంభవించి 30 యిండ్లు దహనమైపోయినవి. ఒక బాలిక ప్రమాదమునకు లోనై మరణించినది. నష్టము సుమారు 20 వేలుండునని తెలియుచున్నది.

అగ్రోబాసనే కడపకు 7 మైళ్ల దూరము లోనున్న చెన్నూరు గ్రామములో అగ్నిప్రమాదంవలన 54 యిండ్లు దహనమైపోయినవి. ఇక్కడకూడ సుమారు 20 వేల రూపాయిల ఆస్తి నష్టమైనదని తెలియుచున్నది. (స్వ. వి.)

పంచాయతీ బోర్డులు

విజయనగరం జిల్లాలో రామవరం, కరక వలసగ్రామాలు కలసి 11 గురు సభ్యులతోను, గుంటూరుజిల్లాలో చెరువు ముమ్మలపాలెం కలసి 14 గురు సభ్యులతో చెరువు పంచాయతీబోర్డులును, [illegible] జిల్లా ధీమరంతాలూరులో విరజాపురంలో 13 గురు సభ్యులతోను పంచాయతీబోర్డులు ఏర్పాటు చేయుటకు అధికారులు ఉత్తర్వులు చేసిరి.

జాగ్రత్త

తిరునాళ్ళ తిరుపతి వెంకటేశ్వరులు,
తిరుపతి.

తిరుపతివద్ద శ్రీ వెంకటేశ్వర కళాశాల భవనములు కట్టుట

తిరుపతివద్ద శ్రీవెంకటేశ్వర కళాశాల భవనములు కట్టుటకు 17-7-48 తేది సాయంకాలము 5 గంటలలోగా టెండరులలో టెండరు తిరుపతి దేవస్థానముల కమిషనరువారికి చేరులాగు మద్రాసుకుల ఇంజనీరింగు పరమిషనుంది మూడ్లి కేటులో నీల్డు టెండర్లు కోరబడుచున్నవి సదరు టెండర్లు తిరుపతిలో కమీషనరు వారి ఆఫీసు వద్ద 19-7-1948 తేది సాయంత్రము 3 గంటలకు తెరువబడును. రు 60/-లు చెల్లించి సమీపపడ తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానముల కమిషనరువారికుండి టెండరు ఫారములు పొందవచ్చును. ఈ సొమ్ము ఏ సందర్భములోను వాపసు యివ్వబడదు.

(సం) ఎ. జయరాం నాయుడు
కమీషనరు, టి. టి. దేవస్థానములు. తిరుపతి.

పోయినది

నేను 11-8-48 తేది రాత్రి బెంగుళూరు నుంచి మద్రాసుకు మెయిలులో 3-వ తరగతి పెట్టెలో వచ్చుచుండగా నా కాన్‌వాస్ సంచి ఒంటెకు తగిలించి నిద్రపోయినాను. మద్రాసు వచ్చువరకు నా సంచి కనబడలేదు. ఆ సంచిలో నా కాఫీ వ్యాపారముతాలూకా గత 3 సరవత్సరములతాలూకా అవర్డు, రోజు, యిన్‌వాయిస్, బిల్లు. అప్పుకము పుస్తకములు మొత్తము 12 పుడుపులుగల్గివి. అవి పోయినవి. ప్రతీ పుస్తకము మీద తత్రింది అడ్రెసుగలదు. ఆ పుస్తకములు దొరికిన వారు సాక్షి స్వయముగా గాని రైల్వే పార్సిల్ ద్వారా గాని పంపినచో, వారి సంతోషించి వారికి బహుమతి యిచ్చి తగు రీతిగా బహూకరించెదను. ఇట్లు,

ఆర్. బ్రహ్మానందం,
15-8 48. కాఫీ మర్చంటు. చీరాల.

నోటీసు

గుంటూరు సబ్ కోర్టులో
O. P. 71 of 1947.

పిటిషనరు : సయ్యద్ షా నిజాముద్దీన్ ఖాదిరి.
రెస్పాండెంట్లు: 4 ములకల్లిఖా భార్య మరియంబీ, హైదరాబాదు, పాటిండా, 5 షాహబుద్దీన్ ఖాదిరి, హైదరాబాద్ సోమారగూడా.

గుంటూరులో "మొహిద్దీన్ దాషా దర్గా"కు పిటిషనరును Sole trustee గా డిక్లేరు చేయుటకు సదరు దర్గాకు వున్న గుంటూరు తాలూకా శేకూరులోని యు 23645 రెంట్ల యానాం మెరకభూమిని స్వాధీనపర్చుటకు. పిటిషనరు పాపరు కూడా తేగా 4-8 రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తము 22-6-948 తేదిన వాయిదా వేయబడినది. గాన ఆసేపటి ఉన్న యెడల వాయిదారోజున హాజరై తెలియపర్చవలెను. లేనియెడల వారల పరోక్షమందు తీర్మానించబడును.

ఎన్. వి. ఎల్. నరసింహారావు.

ప్రకటన

ఇండియా అనినివేశమునకు చెందిన అదిమవాసులు. కొండజాతులలో మెట్రిక్యులేషను దాటి ఇండియాలో చదువు సాగింపదలచిన విద్యార్థులనుంచి ఇండియా గవర్నమెంటు స్కాలర్ షిప్పు (1948-49) లకుగాను దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ స్కాలర్ షిప్పులు ఇందుపగాను ఎర్పడిన బోర్డుచే, ఆ బోర్డు నిర్మించిన నిబంధనల ననుసరించి యివ్వబడును. బోర్డు కార్యదర్శిగారిచుంది నిబంధనల బాడీ తెప్పించుకొనవచ్చును.

దరఖాస్తులు 30-6-1948 తేది లోపుగా "సెక్రటరీ, అడ్మినిస్ట్రేటివ్ అండ్ హిల్ ట్రైబ్స్ స్కాలర్ షిప్పు బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా. న్యూఢిల్లీ 3"కు పంపవలెను. ఘరానా స్థితిలో నున్న ఇద్దరిపద్దనుంచి దరఖాస్తులు అనియమవాడ లేదా కొంతకాలమైనను అనియు అందు పిలవాలనియు రెండు సర్టిఫికెట్లు పంపుచు దరఖాస్తులో ఈ క్రింగు వివరములు యివ్వవలెను.

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు (పిలక్షరాలలో)
2. జన్మ తేది
3. తండ్రిపేరు
4. తల్లిది లేక గార్డియన్ పేరు
5. (ఎ) అదిమవాసుల యొక్కయు, కొండజాతియొక్కయు ఉపజాతి
(బి) మతము.
6. జిల్లాపేరు, రాష్ట్రముపేరులోనుహ అభ్యర్థికి శాశ్వతమైన నివాసస్థలము గల పట్టణము లేదా గ్రామము పేరు.
7. జాతి (సంస్థాన పౌరుడా. రాష్ట్ర పౌరుడా)
8. క్లాసులో ప్యాసయిన పరీక్షల వివరములు లేదా ప్రతి పరీక్షలోను పొందిన డివిజనులు.
9. దరఖాస్తుదారు చదువుచున్న క్లాసు.
10. గడువబడలచిన కోర్సు
11. చదువుచున్న లేదా చదివియున్న స్కూలు లేక కాలేజి పేరు.

రాష్ట్ర కాంగ్రెసు ఆంధ్రమంత్రుల సఖ్యత

శ్రీ ఓబులరెడ్డికి శ్రీ వెంకట్రావు గారి సమాధానము

చెన్నపట్నం, జూలై 15 : మద్రాసు ప్రభుత్వ రెవన్యూమంత్రి గౌ॥ కళావెంకట్రావుగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకార్యదర్శి ఆంధ్రమంత్రులపై చేసిన ఆరోపణలకు ఈ విధముగా సమాధాన మిచ్చిరి:

"రాష్ట్ర కాంగ్రెసు సంఘ ఎన్నికలను గూర్చి ప్రధాన కార్యదర్శి ఓబుళరెడ్డిగారు ఇచ్చిన ప్రకటనను చూచితిని. రాజీకుదరలేదని వారు ఖాంగ్రెస్‌లన్నిము చేసినమాట నిజము. కాని, రాజీకాకపోవుటకు మంత్రి వర్గమువారి ఆటంకమే కారణమని వారు సూచించుట సత్యముగాదు. ఇరుపక్షములకు రాజీ కుదరవలెనను యత్నము ఎన్నికకు పూర్వము జరిగినదో ముందుచేయుటకన్న ఎన్నికల అనంతరముగాని, బాగుగా ముందుగాని చేసిన సఫలీకృతమగుటకు వీల్లు లేకపోలేదు. ప్రకాశం పంతులుగారు నాలో ఎవరితోనూ మాట్లాడలేదు. మాట్లాడుటకు ఇష్టముస్నట్లును నాచించలేదు. కంగా గారు నేను అభిప్రాయములను ఓబుళరెడ్డిగారి ద్వారా కొంత తెలియపరచితి. కాని యిటువంటి వ్యవహారములలో ప్రకాశంపంతులుగారు, రంగాగారు, పట్టాభిగారు రాజీవిషయములో ఓబుళరెడ్డిగారితో ఎక్కువ కృషిచేసిన నామిత్రులు గోపాలరెడ్డిగారు ఒకటో సమావేశ ముజరిపి నూట్లాడుకొన్న రాజీదగ్గరకు వచ్చి యుండెడివారు. కాని ఇటువంటి యత్నము ఎవరునూ చేయక రాజీ పోవుటకు ఫలాన వారు కారకులని ఆరోపించుట మాత్రము అధర్మము. ఇకనైనను మించిపోయినది లేదు. నిజమైన హృదయ మున్నచో ఈ విషయము ఆంధ్రరాష్ట్రము వచ్చునుందే సాధించుటకు రంగా గారికి అవకాశము ఉన్నది.

శ్రీ ఓబులరెడ్డిగారు మద్రాసు మంత్రి వర్గంలోని ఆంధ్రమంత్రులు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘసభ్యులతో పనిచేయుటలేదని అందరికీ తెలిసిన విషయమే అని వ్రాసినారు. అది యెంత మాత్రమూ సత్యముకాదు. ఏదో కొంత కాలము మేమున్ను రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారములను అధికారిత్వాన నిర్వహించి నందువలన ఆ నాడు మేము కూర్చినపూహ కారము తిరిగి రాష్ట్ర కాంగ్రెస్ సంఘమునకు యివ్వకుండుటకుమనసొప్పదు. కాంగ్రెసు సంఘములోనుక్క గౌరవము క్రమశిక్షణయు నశించిన అసలు మాతృసంస్థకేముప్పువాటిల్లును. గత 27 సంవత్సరములలో నాజాగ్రత వహించి లోగానే స్వప్నావస్థలోగాని కాంగ్రెసు సూత్రములకుగాని క్రమశిక్షణకు గాని ఎట్టి భంగమును కలగజేసి ఉండలేదు. రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకును మాకును వచ్చిన భేదాభిప్రాయము 1947 సం॥ లో కాంగ్రెసు పార్టీ లీడుగా ఎన్నికయందే. ఆ విషయములో వారిచ్చిన సలహా మేము పాటించ లేదు. దానికి కారణము వారికి పార్టీ లీడరు ఎన్నికకు పూర్వమే అట్టి సలహానిచ్చే హక్కు లేదనే కారణమే నని అప్పుడే ప్రచురించితిమి. ఇది వారికి కొంచెము కష్టము కల్గించి యుండవచ్చును. ఆనాడు అంగు విషయమై జరిగిన వాదోపవాదములు కొంత మనస్పర్థను కల్గించి యుండవచ్చును. కాని గత 15 మాసములలోను మంత్రివర్గమునకును రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకును తీవ్రభేదాభిప్రాయ మేమియూ బహిరంగపడలేదు. ఈ సందర్భములో శ్రీ ఓబుళరెడ్డిగార్ని ఒక ప్రశ్న వేయదలచుకున్నాను. వారు నాకు వ్రాసిన ఏ విషయమును గూర్చి ఎప్పుడు నేను జవాబు ఇవ్వలేదు? వారు వ్రాసిన విషయములను గూర్చి ఎప్పుడు తగు చర్య తీసుకొనలేదు? ఇంతేగాక గూర్చి కాంగ్రెసు సంఘం వారు సమర్పించిన అనేక విషయములలో నేను తోడ్పడిన విషయములను గూర్చి శ్రీ రెడ్డిగారు కాదనగలరా? నేను ఆ విషయములన్నిటిని గూర్చి ఇప్పుడు ప్రచురించుట అసంగతమే. మద్రాసులో రాష్ట్రరాజకీయపక్ష జరిగినపుడు మంత్రులు తోడ్పడలేదా? జమీందారీలు మనుగూర్చి రాష్ట్రానికిపాన్ కాంగ్రెసు అధ్యక్షులతోనూ, రాష్ట్రాధ్యక్షులు సంగాగాలతోనూ సంప్రదించలేదా? ఇటువంటి పరిస్థితులలో శ్రీ ఓబుళరెడ్డిగారు సభ్యత లేదని ప్రచురించుటలో అర్థము లేదనిమనం చేయుచున్నాము. రాష్ట్ర కాంగ్రెస విశ్వత కోరు వారందరితోను సహకరించుటకు ఎల్లప్పుడు సంసిద్ధమేనని రంగాగారు చెప్పినట్లు రెడ్డిగారు వ్రాసిరి. ఈ సూత్రకారము నకు మేమును ఎప్పుడును ఎదురుచూచుచున్నామని రెడ్డిగారికి మనవి చేయుచున్నాను. సంజీవరెడ్డిగారి ఉదాత్త భావమును పీయలరెడ్డిగారు ప్రశంసించిరి. ఈ ఉదాత్తభావం అధ్యక్ష ఎన్నిక జరిగిన పిమ్మట కార్యవర్గ యెన్నికలలో ఓబుళరెడ్డిగారు ప్రదర్శింపలేదు. ఇదే, దీనికి మాకెంతమాత్రమూ కష్టములేదు. మొదటికి వచ్చినవారు వారిష్టమువచ్చినటుల చేసుకొనుటలో విశేషమేమీ లేదు. కాని సంజీవరెడ్డిగారి ఉదాత్తభావములో వారికి ఓటువేసినవారందరూ పరిగణింపబడుచున్నారు. దీనికి ప్రతిబంధమును నిర్మించి బాధ్యత శ్రీ ఓబుళరెడ్డిగారిపైనే ఉన్నది.

పెట్రోల్ కూపన్లు నిజాం బస్ సర్వీసు నిలుపుదల

ప్రత్యామ్నాయ లారీ సర్వీసు కుప్రభుత్వఏర్పాటు

హైదరాబాదు, జూలై 16 : నిజాం సంస్థానంలో మోటార్ సర్వీసు యిబ్బందిని; యీ యిబ్బందిని కొంతవరకు తీర్చుటకు జరగిన యేర్పాట్లను వెలుపుకూడా నిజాంప్రభుత్వం యీ నోటీసున యీ దిగువ ప్రకటన చేసెను. "నోట్డు రవాణా రిపోర్ట్ మెంటు తాలూకా ప్రయాణీకులబస్సులన్నిటిని, పెట్రోలు కొరతవల్ల జూలై 16 వ తేదీనుంచి నిలిపివేయ నిశ్చయించినట్లు సంస్థాన వైద్యశాఖవారు లోగడ ప్రకటించియే ఉన్నారు. మోటార్ సర్వీసు నిలుపుదలవల్ల ప్రజలు ఎదుర్కొనవలసి వచ్చే యిబ్బందిని కొంతవరకు తీర్చుటకు గాను, బస్సు గ్యాసుతోగాని, సాధారణ యిలిపిన పెట్రోలుతోగాని నడిచే లారీలను నడుపుటకు ప్రభుత్వం నిర్ణయించేసింది. మన లారీలలో ప్రయాణీకుల సీట్లు అమర్చబడును.

ఈరోజు సర్వీసు జూలై 17 వ తేదీ నుగు వారం ఉదయమునుంచి హైదరాబాద్ నగరములోనూ, జూలై 21 వ తేదీనుంచి జిల్లాలలోనూ ప్రారంభింపబడును. ఈలారీలు ప్రతిరోజు ఉదయం 9, 11 గంటలకు సాయంత్రం 4, 6 గంటల మధ్య నడుచును. ఒకదానికి ఒకదానికి 12 నిముషముల వ్యవధితో యీలారీలు నడచును. ఈ లారీలు బుక్కింగ్ స్టేషన్లద్దనే ఆగునుగాని ప్రయాణీకుల ఆగమన్న చోటల్లా ఆగవు. ప్రధాన రాచబాటలలో సుల్తాన్ ఆఫ్‌జల్‌గంజ్, చార్మినార్, రసిడెన్సీ, అబిడ్స్‌రోడ్డు, నాంపల్లి, లక్డీపూల్, మింట్, నిజాం కాలేజీ, పెద్దపుట్టల, రామగోపాల్ మిల్స్, రాణిగంజ్, బార్బర్ స్టేబిజ్జి, పాత్యాస్, సికిందరాబాద్ స్టేషన్లద్దకు 7,8 లారీలు ఆగును. జిల్లాలలో లారీలు, ప్రధానమార్గాలలో రోజు విడిచి రోజు నడచును, ఇతర మార్గాలలో 3 రోజుల కొక పర్యాయము నడుచును, కనీస చార్జీ రెండు అణాలకు తగ్గకుండా, నగరంలోనూ, జిల్లాలలోనూ ప్రయాణీకుల చార్జీ గెట్టింపుచేయబడెను. ఈ చార్జీ హెచ్చింపు జూలై 17 నుండి హైదరాబాద్ నగరంలోనూ, 21 నుండి జిల్లాలలోనూ అమలులోకి వచ్చును. విశ్వవిద్యాలయసమీపంగావున్నందున లారీసర్వీసును యేర్పాటుచేయ వీలులేనందుకు ప్రభుత్వం చింతించుచున్నది. బీగంపేటకు బస్సు సర్వీసులలో ఒక దానిని, రెండు ఆఫీసు స్పెషల్సును, గుడియన్నరం నుంచి, చౌకుదరకు పోయే సర్వీసులను, లాల్ బజార్ సర్వీసును రద్దుచేయడం అవసరమైంది

డీజిల్ నూనెకు ప్రత్యామ్నాయంగా, గ్యాసుతో లారీలను నడపుట సాధ్యమేనని తేలినట్లయితే, త్వరలోనే ప్రయాణీకుల యిబ్బందుల తీర్చుటకు ప్రయత్నిం జగ్గును.

డానియల్ థామస్‌గారి అంత్యక్రియలు

చెన్నపట్నం, జూలై 17 : డానియల్ థామస్ గారి అంత్యక్రియలు నిన్న సాయంకాలము హాంటర్‌రోడ్ నందలి సెంట్ జార్జి కతీడ్రల్‌లో జరిగినవి. అనేకులు మిత్రులు, మంత్రులు అంత్యక్రియలకు హాజరయిరి.

శాసనసభలోనున్న మంత్రిగారి గృహమునుంచి పెద్ద ఊరేగింపుతో శరము, బీచ్ రోడ్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్‌లనుండా కతీడ్రల్‌కు తీసుకొనిరాబడినది. ఊరేగింపు కతీడ్రల్‌కు సాయంత్రము 5-30 గంటలకు చేరినది. అచట క్రైస్తవ పురోహితులు ప్రార్థనలు జరిపిరి.

ఊరేగింపుతో ప్రధాని రామస్వామి రెడ్డిగారు, ఇంకనూ అనేకులు ప్రముఖులు నడచిరి. అధికారులు, మంత్రులు తమతమ శరమునుపై పూలవుంచుచుండిరి. కేంద్రమంత్రి డా॥ జాన్ మత్తై తదితరులు అంత్యక్రియలకు హాజరయిరి.

డానియల్ థామస్‌గారి అంత్యదర్శనమునకై, నిన్న ఉదయమునుంచి వారింటికి నిర్విరామముగా ప్రజలు రాసాగిరి. శరము చూడవచ్చినవారందరకు కనపడుటకై ఇంటిముందు హాలులో ఒకచోట నుంచబడెను. చూచుటకు వచ్చినవారు సమర్పించిన పూలతో నుండుచుండెను నిండెను.

అంత్యక్రియల సందర్భమున ప్రధాని రామస్వామిరెడ్డిగారు థామస్‌గారి గుణగణములగూర్చి కొనియాడుచూ ప్రసంగించిరి.

జమీందారీ రద్దు బిల్లు

సెలక్టుకమిటి నివేదిక

మదరాసు, జూలై 17 : మదరాసు జమీందారీ రద్దుచట్టం సెలక్టుకమిటీ నివేదికయు, దాని ప్రకారం సవరింపబడిన బిల్లును ప్రభుత్వంవారు యీ వారం గజిటులో ప్రకటించిరి :

పెర్మనెంటు సెట్లమెంటు రద్దుచేసి భూములను రయిత్వారీగా మార్చే విషయం నంటి 1947 సం॥ పు బిల్లు మొదట 1947 సెప్టంబరు 13 తేదీన ప్రకటింపబడినది. దాన్ని విచారింప జాయింటు సెలక్టుకమిటీ 1948 జనవరి 30 నే. నియమింపబడింది.

కమిటీ మొత్తం 37 రోజులు సమావేశమయింది :- ఫిబ్రవరి 16, 25 నుండి 28, మార్చి 1 నుండి 6, 8, 10, 19, 22, 24, 27, నే, ఏప్రిలులో 1 నుండి 17, 19, 20, మేలో 5 నుండి 11, జూను 4, 6 11 తేదీలందు సమావేశమయి అతి శ్రద్ధగా చర్చించెను.

అనేకమంది వ్యక్తులు సంఘాలు పంపిన విన్నపాలు పరిశీలించుటేగాక, జమీందారులు, మిట్టాదారులు, ఇనాందారులు, పాలెగాళ్ళు ఇనాం రయితులు, జమీను రయితులు, అర్చకులు, మైనరు భూస్వాములు, ముఖాసాదారులు, జమీను బుణదాతలు, జమీను ఉద్యోగుల సంఘాల ప్రతినిధులను, పదవిగలవారు ఖుర్దుపట్టా విచారించిరి. అడ్వకేటు జనరలుగారు చట్టపు యొక్క న్యాయశాస్త్ర నియమాను క్రమ శిక్షగూర్చి కమిటీవారికి తెలియజేసిరి.

మార్పులు

కమిటీవారు సూచించిన మార్పులలో ముఖ్యమయినవి: నష్టపరిహారం నిర్ణయించుటకు, ప్రాతిపదికమగు విలువను గూర్చి, ప్రయివేటుభూములు కౌలుకు పంటి భూముల విషయంలో భూస్వాములకు పట్టా లూడగుటగూర్చి, అనిభాజ్యపు ఎస్టేటులందు తమ్ములకు యివ్వవలసిన నష్టపరిహారం గూర్చియును.

ఆ మార్పు లేవన : (1) జమీందారీలలో:—1. భూములను రయిత్వారీగా మార్చివేసిన్నట్ల రయిత్వారీ శిస్తు నిర్ణయించి, దానిలో 1/3 భాగం నష్టపరిహార నిర్ణయానికి మూలం నిలవగా ఎంచాలి.

ఇట్లు నిర్ణయించుటకు కారణాలు: పెర్మనెంటు సెట్లమెంటు జరిగినపుడు ఎస్టేటులయొక్క సాలీనారాబడి గ్రామలెక్కలననుసరించి అంచనావేసి, అందులో 2/3 వంతు ప్రభుత్వాని కివ్వవలసిన శేషకసుగ నిర్ణయించిరి. మిగిలిన 1/3 వంతు భూస్వామికి పనులుచేసే ఖర్చులక్రింద విడుదలబడెను. అపుడు రయితు భూస్వామికి చెల్లించవలసింది 'రాజభాగం' అని పిలుచుకుంటుంది. ఈ రాజభాగం పాలకునికి చెందవలసిందిగా అనాదినుండి ఆచారసిద్ధమయి యున్నది. ఎస్టేటుల శిస్తులకన్న రయిత్వారీ భూములందు శిస్తులు రయితులకు ఎక్కువ అనుకూలంగా నున్నవి, పబ్లిగానున్నవి. కనుక జమీందారీ సద్పతి రద్దయినపుడు, ఎస్టేటులలో రయిత్వారీ పద్ధతిని శిస్తులు నిర్ణయించాలి; రాష్ట్రంలో 2/3 వంతు యీ పద్ధతే అమలు నందున్నది. కనుకనే, నష్టపరిహారమిచ్చు విషయమున, యీ చట్టము నందు రయిత్వారీ సెట్లమెంటు పద్ధతిని 2/3; 1/3 వంతు విభాగము, పెర్మనెంటు సెట్లమెంటులో అనుసరించబడినది అమలు జరుపవలచిరి. పరిపాలన ఖర్చులకు, నీటి పనులు జరిగానుంచుటకు ఖర్చులకింద మూడు శాతము, 3½ వంతు, మినహాయించిరి. అది యిప్పటి ఖర్చు బహుగాక, భూస్వాము పెర్మనెంటు సెట్లమెంటు సమయాన న్యాయంగా ఎంత శిస్తు పట్టి యుండునో దాన్ని బట్టి నిర్ణయించబడెను.

ఇనాందారుల విషయంలో మాత్రం 2/3-1/3 భాగం అనుసరింపక, వారికి ఇనాం సంక్రమించినపద్ధతి గమనించి, రయిత్వారీ శిస్తు మెంటు మొత్తంతో నష్టపరిహారానికి మూలపు విలువగ నెంచబడును. కాని అందులో యీ దిగువ మినహాయింపు లుండును.

2—ఎస్టేటు పరిపాలన ఖర్చులక్రింద మూడుశాతము, నీటి పనులు సరిగా నుంచుటకు 3½% వంతు అన్ని భూములకు మినహాయించాలి. నీటి పనులు లేనిచోట నిలువలో మినహాయింపు చేయబడదు. ఒకే నీటిపనను కాపాడేచూచి, పలువురు భూస్వాములపై నున్నపుడు, 3½ వంతు మినహాయింపు కాక, ప్రభుత్వంవారు న్యాయమని తోచిన అంశము తీసికొందురు.

3—ఎస్టేటులను ప్రభుత్వంవారు తీసుకున్నాక మొదటి మూడేండ్లలో జోహాలు, గనులు, అడవులు, చేపల వ్యాపారం తగిలిన రాబడుల మొత్తంలో 4వ వంతు సాలీనా విలువనంతో, అది నష్టపరిహార మూలమొత్తమునకు చేర్చి లెక్కకట్టెదరు. అందుండి 5% పరిపాలనా ఖర్చులకు తగ్గింపరు.

(2) ఇనాములగూర్చి

1. సాలీనా రయిత్వారీ శిస్తు మొత్తంలో ఇరోమను పనులకు, క్విట్రెంటు, జోడి పాయపు ఖర్చులకుగాను సూటికి 31/3 వంతుమినహాయించి, మిగిలినదంతా మూలంగా నెంచబడును.

2. దేవాదాయ, ధర్మాదాయ విద్యాసంస్థలయందు సేవకై ఒడంగబడు హోలు ఇనాం గ్రామాలలో, సదరు ధర్మసంస్థలు యికముందుకూడ కొనసాగినచో సాలీనా రాబడి ఇనాందారులకు సగటున యెంత వస్తున్నదో ఆ మొత్తానికిని, ప్రభుత్వం వారు నిర్ణయించు మూలం (బెసిసు) రాబడికి ఉండే వ్యత్యాసం ప్రభుత్వంవారు యిచ్చుకోవాలి.

(3) ఇనాంగ్రామాలందు, ఎస్టేటులాంటి ఆర్టు నిర్వర్తనం ప్రకారం గల స్వంత భూములకు (ప్రయివేటు)రయిత్వారీ పట్టా భూస్వామికే యివ్వాలి. అడవులు, రాయితీ గ్రామం, గ్రామమొత్తాన ఉన్నభూములు కాని వాటికి పట్టాలుగూడా, యీ దిగువ షరతులపై భూస్వాములకే యివ్వాలి:—

1. ఆ భూమిలో రయితు జిరాయితీ హక్కు పొందియుండరాదు.

2 1945 జులయి 1 తేదీనుండి ఆ భూమి భూస్వాము స్వాధీనంలోనే మాగ్రుపలే కుండా యుండేయుండాలి. అతనే సాగుచేసి పెట్టి దున్నించుకొంటూ యుండాలి.

అట్లే, జమీందారీ ఎస్టేటులందుగూడ, ప్రయివేటు భూములన్నింటికీ కౌళ, రయితులద్రిందనుండక భూస్వామియే స్వంతపరిచేసుకొంటున్న భూములకును, 1939 జులయి 1 నుండి అతను స్వంతంగా నిర్వహించుకొంటున్నవాటికిని రయిత్వారీ పట్టా భూస్వామికే యివ్వచ్చును. ఇనాములు జమీనులందుకూడ నుండు తోటలు పండ్లతోటలకుగూడ యీ నియమం వర్తించును.

(4) ఎస్టేటులందుండు లంకభూములు:

1. ప్రయివేటు భూములకు రయిత్వారీ పట్టా భూస్వామికే యివ్వాలి.

2. 1939 జులయి 1 వ తేదీనుండి పొలంలో స్థిరంగానున్న రయితులకు రయిత్వారీ పట్టా యివ్వాలి.

3. మిగిలిన భూములకు నష్టపరిహారం నిర్ణయించుటలో యీ దిగువ నియమాలు గమనించాలి :—

(1) స్థిరమయిన సాగుకల్గిన (ఎత్తైన) లంకలలో ప్రభుత్వ లంకలవలెనే సెట్లమెంటు జరిగినయెడల, రయిత్వారీ అసెసుమెంటు విలువంతా, సాలీనా రయిత్వారీ డిమాండు మొత్తానికి చేర్చవలెను.

(2) అప్పుడప్పుడు పంటకు సల్లపు లంకలయితే, ప్రకటింపబడిన తేదీకి 20 సంవత్సరములకు రాబడి లెక్కించి, రయిత్వారీ డిమాండు మొత్తానికి చేర్చాలి. అయితే రయిత్వారీ డిమాండులోనుండి మామూలుగా మినహాయించే ఖర్చులు మినహాయించబడును. సాలీనారాబడి నిర్ణయించుటకు తగిన వివరాలు తెలియకపోయినచోట్ల, ఎట్లా నిర్ణయించాలో సూచించు నిబంధనలు ప్రభుత్వంవారు తయారుచేయుదురు.

(3) ఎస్టేట్సు జాబితాలు ఆర్టులో 8 (ఇ) క్లాసు క్రింద నున్న పెర్మనెంటు ఆసామి లెక్కలుగ్రామాలు పెర్మనెంటు సెట్లమెంటుకి పూర్వంఏర్పడిన హోలు ఇనాం గ్రామాలుగా నెంచబడును. ఆ విషయం నంటనే నిర్ణయించుటకు తగు ఏర్పాటులు చట్టంలో గలవు.

ఎస్టేటు నందు భవనాలు

(5) ఎస్టేటు పరిపాలన పనుల కుపయోగించబడు భవనాలు మాత్రమే ప్రభుత్వంవారు తీసుకోవాలి.

లక్కిన భవనాలన్నీ భూస్వామికే యుండును. కాని అవి కట్టబడిన జాగాపై శిస్తు యిచ్చుకోవాలి.

చేవాలయాలకు, ధర్మసంస్థలకు విద్యాలయాలకుపయోగించే భవనాలు, ఆ సంస్థలు కొనసాగినచో నష్టపరిహారం లేకుండానే ప్రభుత్వానికి దెబ్బను. సంస్థ నిలిచి యుండి, చోట భూస్వామియే వాటి స్వంత బాగుకుగలను.

(7) అనిభాజ్యపు సంస్థానాలందు, భరణం పుచ్చుకునే తమ్ములు లేనితరు బంధువులు భూస్వాము కివ్వ నష్టపరిహారంలో 1/5 వంతునకు మించి యివ్వరాదు. ఆ 1/5 వంతు వారిలో వారికి ఎలా తేలితే పంచాలన్నది, ప్రత్యేక విచారకర్తలు ఇంపార్టబులు ఎస్టేట్సు బాండు ఆర్టు 10 వ క్లాసులో సూచించిన సిద్ధాంతం ప్రకారం నిర్ణయింతురు. 4/5 వంతు నష్టపరిహార మొత్తం భూస్వామికిని, వాని సంతతికిని (సుగమస్థులు) సమిష్టి హిందూ కుటుంబము విభక్తమయినపుడు పంచుకునే విధంగా పంచబడును. భూస్వామికి రయిత్వారీ పట్టాయిచ్చునపుడు, ఆ భూమిలో 1/5 వంతు భాగానికి మించకుండా భరణం పొందుటకు పంపబడును. అట్లా పంచిచో మరిచిన్న ఖండాలయి సాగునకు వీలుకాని పరిస్థితులేర్పడినపుడు, దానివిలువ మాత్రమే వారికి పంచబడును. 4/5 వంతు పట్టా భూమి భూస్వామికి వాని సంతతికి కొన్ని నియమాల ననుసరించి పంచబడును.

ప్రత్యేక పరిష్కర్తలు (ఇదిరకు సూచించినటు జిల్లాజడ్జికాదు) యీ పంపకం చేయును. దానిపై ఒకవారి హైకోర్టుకి అపీలుచేయు వీలుండును.

8. శిస్తు బాకీలు రయిత్వారీ శిస్తుమీదకు 31/3 వంతుమినహాయించి, మిగిలినదంతా మూలంగా నెంచబడును.

2. దేవాదాయ, ధర్మాదాయ విద్యాసంస్థలయందు సేవకై ఒడంగబడు హోలు ఇనాం గ్రామాలలో, సదరు ధర్మసంస్థలు యికముందుకూడ కొనసాగినచో సాలీనా రాబడి ఇనాందారులకు సగటున యెంత వస్తున్నదో ఆ మొత్తానికిని, ప్రభుత్వం వారు నిర్ణయించు మూలం (బెసిసు) రాబడికి ఉండే వ్యత్యాసం ప్రభుత్వంవారు యిచ్చుకోవాలి.

(3) ఇనాంగ్రామాలందు, ఎస్టేటులాంటి ఆర్టు నిర్వర్తనం ప్రకారం గల స్వంత భూములకు (ప్రయివేటు)రయిత్వారీ పట్టా భూస్వామికే యివ్వాలి. అడవులు, రాయితీ గ్రామం, గ్రామమొత్తాన ఉన్నభూములు కాని వాటికి పట్టాలుగూడా, యీ దిగువ షరతులపై భూస్వాములకే యివ్వాలి:—

1. ఆ భూమిలో రయితు జిరాయితీ హక్కు పొందియుండరాదు.

2 1945 జులయి 1 తేదీనుండి ఆ భూమి భూస్వాము స్వాధీనంలోనే మాగ్రుపలే కుండా యుండేయుండాలి. అతనే సాగుచేసి పెట్టి దున్నించుకొంటూ యుండాలి.

అట్లే, జమీందారీ ఎస్టేటులందుగూడ, ప్రయివేటు భూములన్నింటికీ కౌళ, రయితులద్రిందనుండక భూస్వామియే స్వంతపరిచేసుకొంటున్న భూములకును, 1939 జులయి 1 నుండి అతను స్వంతంగా నిర్వహించుకొంటున్నవాటికిని రయిత్వారీ పట్టా భూస్వామికే యివ్వచ్చును. ఇనాములు జమీనులందుకూడ నుండు తోటలు పండ్లతోటలకుగూడ యీ నియమం వర్తించును.

(4) ఎస్టేటులందుండు లంకభూములు:

1. ప్రయివేటు భూములకు రయిత్వారీ పట్టా భూస్వామికే యివ్వాలి.

2. 1939 జులయి 1 వ తేదీనుండి పొలంలో స్థిరంగానున్న రయితులకు రయిత్వారీ పట్టా యివ్వాలి.

3. మిగిలిన భూములకు నష్టపరిహారం నిర్ణయించుటలో యీ దిగువ నియమాలు గమనించాలి :—

(1) స్థిరమయిన సాగుకల్గిన (ఎత్తైన) లంకలలో ప్రభుత్వ లంకలవలెనే సెట్లమెంటు జరిగినయెడల, రయిత్వారీ అసెసుమెంటు విలువంతా, సాలీనా రయిత్వారీ డిమాండు మొత్తానికి చేర్చవలెను.

(2) అప్పుడప్పుడు పంటకు సల్లపు లంకలయితే, ప్రకటింపబడిన తేదీకి 20 సంవత్సరములకు రాబడి లెక్కించి, రయిత్వారీ డిమాండు మొత్తానికి చేర్చాలి. అయితే రయిత్వారీ డిమాండులోనుండి మామూలుగా మినహాయించే ఖర్చులు మినహాయించబడును. సాలీనారాబడి నిర్ణయించుటకు తగిన వివరాలు తెలియకపోయినచోట్ల, ఎట్లా నిర్ణయించాలో సూచించు నిబంధనలు ప్రభుత్వంవారు తయారుచేయుదురు.

(3) ఎస్టేట్సు జాబితాలు ఆర్టులో 8 (ఇ) క్లాసు క్రింద నున్న పెర్మనెంటు ఆసామి లెక్కలుగ్రామాలు పెర్మనెంటు సెట్లమెంటుకి పూర్వంఏర్పడిన హోలు ఇనాం గ్రామాలుగా నెంచబడును. ఆ విషయం నంటనే నిర్ణయించుటకు తగు ఏర్పాటులు చట్టంలో గలవు.

ఎస్టేటు నందు భవనాలు

(5) ఎస్టేటు పరిపాలన పనుల కుపయోగించబడు భవనాలు మాత్రమే ప్రభుత్వంవారు తీసుకోవాలి.

లక్కిన భవనాలన్నీ భూస్వామికే యుండును. కాని అవి కట్టబడిన జాగాపై శిస్తు యిచ్చుకోవాలి.

చేవాలయాలకు, ధర్మసంస్థలకు విద్యాలయాలకుపయోగించే భవనాలు, ఆ సంస్థలు కొనసాగినచో నష్టపరిహారం లేకుండానే ప్రభుత్వానికి దెబ్బను. సంస్థ నిలిచి యుండి, చోట భూస్వామియే వాటి స్వంత బాగుకుగలను.

(7) అనిభాజ్యపు సంస్థానాలందు, భరణం పుచ్చుకునే తమ్ములు లేనితరు బంధువులు భూస్వాము కివ్వ నష్టపరిహారంలో 1/5 వంతునకు మించి యివ్వరాదు. ఆ 1/5 వంతు వారిలో వారికి ఎలా తేలితే పంచాలన్నది, ప్రత్యేక విచారకర్తలు ఇంపార్టబులు ఎస్టేట్సు బాండు ఆర్టు 10 వ క్లాసులో సూచించిన సిద్ధాంతం ప్రకారం నిర్ణయింతురు. 4/5 వంతు నష్టపరిహార మొత్తం భూస్వామికిని, వాని సంతతికిని (సుగమస్థులు) సమి

పెట్టుబడిదారులకు

అపూర్వ అవకాశము. 10 సంవత్సరములనుండి కేవలం మంతలా పేరు పొందిన ఫ్రెంచినరీ, పెర్ఫ్యూమ్, కన్ఫెక్షనరీ, కాఫీ, టీయా మొదలు గోప్పపారిశ్రామిక సంస్థ గుడ్‌విల్‌తో అమ్మకం రు 20,000/- సంవత్సరలాభము రు 8,000/- మొదలు రు 15,000/- వరకు వచ్చుచున్నది. సొమ్ము పెట్టుబడి లుంతో లాభకరమైన అవకాశము దొరకదు. వివరములకు 4 అణాల స్టాంపులతో 4/40, C/o ఆంధ్ర పత్రిక- మద్రాసు వ్రాయండి.



అమెరికన్ మోడల్ రివాల్వర్ ఉచితము

ఈ రివాల్వర్లు అందమైనవి. పొడవుగలవి. అం. అడుగు. 15 అంగుళాలు. అసలైన అమెరికన్ వాటితో సరిసాటిగా గలవి. అటో మేటిక్ రివాల్వింగు డిస్కు అమర్చబడినది. "బోర్‌గల 6 నుండి 50 గుండ్లు వరకు గలవి. దొంగలు, రౌడీలు, పాషుక మృగములనుండి రక్షణకు, వీటిగా వాటియంతటి నమిత్తే ప్రేమను.

రకము:-కి గుండ్ల 'డబుల్' మోడల్సు.
నెం. 2222 రు. 6-8-0.
నెం. 3333 (ప్రత్యేకరకము) రు. 7-13-0.
నెం. 4444 (ప్రత్యేకరకము) రు. 8-12-0.
నెం. 9999 (ప్రత్యేకముగా పెద్దపాత పూయబడినది) రు. 12-8-0. 50 గుండ్ల రివాల్వరు. రు. 13-8.
అదనపు గుండ్లు 4 రకములవి రు. 5 కేసులో తోడుపెట్టి రు. 5. బ్రాన్రేటింగు అమలు బట్టి 1-8 రు. 1-4.
ఉచితము:-పై అన్నిరకముల రివాల్వరులలో ఏవో మూటికైనా ఆర్డరు చేసినచో, ఒక 50 గుండ్ల రివాల్వరు, ఉచితముగా నివ్వబడును.

UNITED TRADERS BANGALORE MANDYA

మెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

"వామనరావు పేటు, తిరుపత్తూరు హైరోడ్ వద్ద రైల్వే క్వార్టర్లకు సమీపాన గల స్థలములు కట్టుబడి" కు మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే నీరు ఇంజనీరు వారిచే 22-6-1948 తేది నుండి వారు మధ్యాహ్నము 12 గంటలవరకు వేలం పెంచుట జరుగునుగనుక.

పెట్టు 1-8 భవిష్యత్తు అవసరాలు కొరకు పట్టణములో దగ్గరగా నున్నదనియు పెంచుట ఖాయమనులు, ఇతర సౌకర్యములు యివ్వబడును.

మెండరు 1-8 రు. 500/- చొ. ధరావతు పైకము మంజూరుగా చెల్లించవలెను.

పనియొక్క విలువ సుమారు రు. 40,000 లు ఉండును.

మెండరు నోటీసు

గుంతకలు మ్యునిసిపాలిటీ

ఇందువల్ల తెలియజేయునదేమనగా 1948-49-వ సంవత్సరమునకు గుంతకల్లు మునిసిపాలిటీ పాకి పనులకు ఉపయోగించబడిన ఎద్దులకు వరిగెడ్డి, రాగిచెత్త, కొర్రచెత్త, వెనిగెగానుగపిండి. తలవలు మొదలగు వస్తువులు సప్లయి చేయుటకును, పాకి పనులకు మేకపుటేకలు, పొరకలు వక్షయిచేయుటకు పెండర్లు స్పెషల్ ఆఫీసరువారినే 30-6-48 తారీఖున సాయంత్రము 3 గంటలవరకు మునిసిపల్ ఆఫీసులో సమర్పించవలెను. మెండరు చేయుటకు వాడు, మిగత వివరములు స్పెషలు ఆఫీసరు వారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, గుంతకల్లు. తేది 14-6-1948. | జి. మోహనరావు, స్పెషల్ ఆఫీసరు.

కావలెను

భట్టిప్రోలు (రైల్వే స్టేషను) టి. ఎం. రావు హైస్కూలుకు 24-6-48 తేదినుండి ఇదరు మాష్టాట్కు బి. ఇడి లు. ఒక సైన్సు టీచరు. (పీజిక్సు లేక కెమిస్ట్రీ) ఒక హిస్టరీ టీచరు కావలెను. ఒక జాగ్రఫీ బి. ఎడి. కావలెను. వారికి పోస్టు స్కేళ్ల ప్రకారము జీతము పగైనా లివ్వబడును. వారుపు ఉద్యోగములు. గ్రామ్యమేట్లు గూడ నరదాస్తు చేయవచ్చును.

(సం) జె. శివసుందరరావు, హెడ్మాస్టరు.

"కాంగ్రెసు ప్రభుత్వం ధనికవర్గ ప్రభుత్వం"

కర్నూలులో జయప్రకాశ్ గారి ఉపన్యాసం

కర్నూలు, జూన్ 16: కర్నూలు జిల్లా సోషలిస్టుపార్టీవారి యాజమాన్యమున గతరాత్రి కర్నూలులో జరిగిన బహిరంగసభయందు అఖిలభారత సోషలిస్టు పార్టీ నాయకులు జయప్రకాశ నారాయణగారు 2½ గంటలసేపు గతరాత్రి ఉపన్యసించిరి. యం. వెంకట సుబ్బారెడ్డిగారు (కర్నూలు జిల్లా సోషలిస్టుపార్టీ ప్రెసిడెంటు) అధ్యక్షులు. పీంబెను, జయప్రకాశ నారాయణగారు ఇట్లుపన్యసించిరి.

పాత కాంగ్రెసుపార్టీ గద్దె మైపోయినది. దాని సంకల్పోద్దేశము దానితిత్వము దాని సభ్యవర్గము ఇప్పుడు పూరిగా మారిపోయినది. నేడు కాంగ్రెసు జాతీయసంస్థ కాలేదు. ఇది కేవలము రాజకీయాధికారము కొరకు ప్రాకులాడే పక్షముగానున్నది. ధనికవర్గముల అధికారమును స్థిరపరచుచున్నది. కులమతాభిమాన వాదులును బ్లాకుమార్కెటు వ్యాపారస్థులును తదితర స్వలాభపరులును ఖద్దరుగుడ్డల వేషమును దాల్చి ప్రభుత్వాధికారమును సంపాదించుటకై ప్రభుత్వపక్షములో చేరుచున్నారు. ఈ కాంగ్రెసు మంత్రులు పోలీసులలో కూడా బ్రాహ్మణపోలీసులు బ్రాహ్మణేతర పోలీసులుకంటె ఎంతో మెరుగని నిశ్చయించుచున్నారు. కాంగ్రెసుయొక్క పేరు ప్రతిష్ఠలను యీ రీతిగా రాజకీయాధికార కాంక్షలకై విని యోగించవలెనని గాంధిమహాత్ము డెన్నడూ కోరలేదు. కాంగ్రెసుపార్టీ శాసన సభా కార్యక్రమమును విరమించుకోవలెనన్నారు. స్వాతంత్ర్యము సాధింపబడినదికనుక ఇక కాంగ్రెసు మహాసభ నిర్మాణ కార్యక్రమమును సాగించుటకు పూనుకొనవలెనని మహాత్ముడు చెప్పెను. మేము కూడా అదేవిధంగా జరుగునని భావించితిమి. కాని అలా జరుగలేదు. సత్పురుషులైన కాంగ్రెసు నాయకులు సైతం వంటివారు కాంగ్రెసులో చేరియున్నారు. కాని అట్టివారు చాలా కొద్దిమంది మాత్రమే. మొత్తమునిచాద కాంగ్రెసులో చేరిన స్వకపోర వర్గములన్నియు పైపైన్న సత్పురుషులతో కలిసి పనిచేయుటలేదు. దేశములోని పరిశ్రమలను జాతీయమొనర్చుట యీ కాంగ్రెసు ప్రభుత్వమునకు సాధ్యమగుటలేదు. నేడు పెట్టుబడిదారులైన ధనికులే భారతదేశపు కృషి వాణిజ్య వ్యాపారములను ఆర్థిక వ్యవస్థను కంట్రోలు చేయుచున్నారు. కాంగ్రెసు సంస్థ మాత్రము పరిశ్రమలను జాతీయ మొనర్చలేనని తీర్మానములు చేయుచున్నది. కాని కార్యాచరణలో అందుకు విరుద్ధంగా జరుగుచున్నది. జాయింటు స్టాకు కంపెనీలయందు మానేజింగు ఏజంటు పద్ధతిని ప్రోత్సహించుచున్నది. కీలక పరిశ్రమలను ప్రభుత్వము నడిపించుటకు 16 సం॥ పట్టునని వాయిదా వేసినది. నాకా నిర్మాణసంస్థ నొకదానిని ఏర్పాటుచేయ దలంచినది కాని దానిలో సగంవాటాలు మాత్రమే ప్రభుత్వము తీసికొనునట.

సోషలిస్టులుకూడా కమ్యూనిస్టుల వంటివారే యని కొందరు కాంగ్రెసు వాదులు వారిలో ముఖ్యంగా ఒక కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యుడొకడు ప్రచారము చేయుచున్నాడు. ఇట్టి ప్రచారము చేయుటకు కాంగ్రెస్ పార్టీవారికి అగౌరవమైనపని. కమ్యూనిస్టులనేగాక రష్యా ప్రభుత్వమునకు యీదేశం పరచవలసిన దేమి గాపనిచేయునటువంటి వారు కాంగ్రెసోషలిస్టులు యీ దేశంలోని పరిశ్రమలను ప్రభుత్వమే స్వకపరచుకొని నిర్వహించునట్లుగా చేయవలెనని కోరుచున్నారు. యీదేశాన్ని యితర దేశాలవారికి అప్పజెప్పవలెననే సంకల్పంతో ప్రవర్తించరు. విరాందరును సోషలిస్టు పార్టీలో చేరవనని కోరుచున్నాను. సోషలిస్టుపార్టీలపక్షితే పేదవారి ప్రభుత్వమును ఏర్పాటుచేయగల్గును.

నైజాము సంస్థానములో కాశీంరజ్వీ చేసిన హిట్లరులీలా ప్రవర్తిస్తున్నాడు ఈవిషయంలో నెహ్రూ ప్రభుత్వం కట్టిపట్టడంలో ప్రవర్తించాలి. నిజాము తన ప్రజలకు ప్రభుత్వాధికారమును ఒప్పగించవలెను. లేదా భారతి సైన్యమును సంస్థానములోనికి నడిపించవలెను. నిజాము రిపబ్లిక్‌లోనున్న విధంగా ఉండి సంస్థాన కాంగ్రెస్ పార్టీవారిని చేయరాని నొసంగవలెను.

టెలిఫోను

మదరాసు నగరంలో ప్రజలు ఉపయోగించుచున్నారు ముఖ్యులు స్థలాలలో అవసరంగా పబ్లికు టెలిఫోనులు ఏర్పరచవలసినది. ముందుగా (1) చౌకలి టి, (2) ముత్యాల పేట, (3) వాలాజాబాద్, (4) మంగళం పాలెం, (5) [illegible] (6) [illegible], (7) [illegible] ప్రజలు [illegible] ఉపయోగించుకొనుటకు [illegible] ఏర్పాటులు [illegible] మదరాసు.

రాజమండ్రి, దుళ్లలో ఇండ్ల సోదాలు

49 మంది కమ్యూనిస్టుల అరెస్టు

రాజమండ్రి, జూన్ 17:- స్పెషలు పోలీసు డెప్యూటి సూపరింటెండెంటు డి. రామస్వామినాయుడు, సర్కిలు ఇనస్పెక్టరు వి. డి. కోటేశ్వరరావు, సబు ఇనిస్పెక్టరులు జి. మహేశ్వరరావు, సి. చంద్రశేఖరరావు, కె. యస్. రామయ్యగారు స్పెషల్ బ్రాంచి పోలీసు, రిజర్వు పోలీసుల సహాయముతో రాజమండ్రి పట్టణములోనున్న బ్రాడిపేటలోని ప్రతి ఇంటిని నిన్న సోదాచేసిరి. దానికాని ఉన్న కమ్యూనిస్టులను అరెస్టుచేయుటకు యీ సోదాలు జరిగినవని తెలియుచున్నది.

అన్నపూర్ణపేట, సానిపేట, జామిపేటలలోని యిళ్లను లక్ష్మీవారపుపేటలోని యిళ్లనుకూడా సోదాచేసిరి. ఇద్దరు మహమ్మదీయుల ఇండ్లనుకూడా సోదాచేసిరి. పోలీసులు ఆ సందర్భమున 13 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి. పోలీసువారు ఎంతో ప్రయత్నించినా సానిక ప్రముఖ కమ్యూనిస్టులెవ్వరు దొరకలేదు.

శ్రీ డి. రామస్వామి నాయుడు, పోలీసు డెప్యూటి సూపరింటెండెంటు, వి. డి. కోటేశ్వరరావు, పోలీసు సర్కిలు ఇనిస్పెక్టరుగారు, హెచ్. వి. మిస్రో, ధనకేశ్వరము పోలీసు సబు ఇనిస్పెక్టరుగారు నిన్న దుళ్ల గ్రామములో అశోకఇండ్లను సోదాచేసి 37 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి. స్వ. వి.

కమ్యూనిస్టుల రాజీనామాలు

తమిరిశ

తమిరిశ, జూన్ 15: గుడివాడ తాలూకా తమిరిశ గ్రామంలోని బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొప్పన సుబ్బారావు, గొరిపర్తి శ్రీరాములు, పంది నాగభూషణం, అలగోజి సత్యనారాయణ అను కమ్యూనిస్టులు తమపార్టీ సభ్యత్వములకు రాజీనామా ఇచ్చినారని గ్రామకాంగ్రెసు అధ్యక్షులు బొప్పన బాపయ్యగారు వ్రాసిరి.

యార్లగడ్డ

యార్లగడ్డ, జూన్ 15: కృష్ణాజిల్లా, యార్లగడ్డగ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు యార్లగడ్డ కోటేశ్వరరావు తాను పార్టీ నుండి రాజీనామా నిచ్చినట్లు తెలియజేసెను.

పెదగాదిలి

పెదగాదిలి, జూన్ 15: తూర్పు గోదావరిజిల్లా పెదగాదిలి గ్రామ కమ్యూనిస్టు నిమ్మకాయల బాపన్న నాయుడు తాను పార్టీ నుండి రాజీనామా నిచ్చినట్లు తెలియజేసెను.

చవటపల్లి

చవటపల్లి, జూన్ 15: నందిగామ తాలూకా చవటపల్లిగ్రామ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు మట్టూరు వంకటేశ్వరరావు తాను పార్టీనుండి రాజీనామా నిచ్చినట్లు తెలియజేసెను.

నిజాంప్రభుత్వధోరణి

ఏలూరు, జూన్ 15: ఆంధ్రజాతీయ ముస్లిముల ఆధ్యక్షుడు పఠాన్ [illegible] నేడు యిక్కడ ఒక ఆంధ్ర [illegible] అధ్యక్షుడు పనిచేసి నిజాంప్రభుత్వ ప్రస్తుత ధోరణిని నిరసించుచు తీర్మానించిరి. అధ్యక్షుడు పాకిస్థాన నాయకులు, హైదరాబాదు ముస్లిం నాయకులు మతోద్రేకముతో చేయుచున్న ప్రకటనలను ఖండించుచు ప్రసంగించెను. ఇటువంటి ప్రకటనల లనగా పరిహాస్యులుగా నున్న ప్రజలు భీతాహులగుచున్నారని చెప్పెను. యూనియన్ ప్రభుత్వములో పూర్తి విశ్వాసము తెలియజేయుచు పేరొక తీర్మానము చేసిరి.

రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గి సమావేశం

తీర్పల, జూన్ 14: ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గి సమావేశము శ్రీ శంకర సత్యనారాయణగారి అధ్యక్షతలేనుమెన్న యిక్కడ జరిగెను. ప్రథమమున బాపూజీ మరణమునకు సంతాపము తెలియజేసిరి. కమ్యూనిస్టు చర్యలను ఖండించుచు వాటిని అరికట్టుటలో విద్యార్థి కాంగ్రెసువారు ప్రభుత్వానుతో సహకరించవలసిందని తీర్మానించిరి. నిజాం కాంగ్రెసీకులకు అన్ని విధములా సహాయ పడవలసిందని ఆంధ్రులను విజ్ఞప్తి చేయుచు ఒక తీర్మానము చేసిరి.

జాన్‌మత్తెరు

మదరాసు, జూన్ 16: ఇండియా ప్రభుత్వ సభ్యుడు జాన్ మత్తైగారు నాలో మదరాసు నీలగిరి ఎక్స్‌ప్రెస్‌లో మదరాసు [illegible] వారు కేపు ఉపయోగించి బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో బొంబాయికి వెళ్లారు.

భారతదేశములో సహకార పరపతి సంఘోద్యమవ్యాప్తి

రిజర్వు బ్యాంకు సింహావలోకనము

బొంబాయి, జూన్ 15: "సహకార పరపతి సంఘములు ప్రజాప్రతినిధి సూత్రములపై నాధారపడియున్నవి. అవి సాంఘిక, ఆర్థిక వృద్ధి చేకూర్చు ప్రజాసంస్థలు. కేంద్రమునందును, రాష్ట్రములందును ప్రజాప్రతినిధి ప్రభుత్వము లేర్పడుటవల్ల ఈ పరపతి సంఘోద్యమమునకు ప్రోత్సాహము కలుగునని తెలుపుటకు అవకాశ మేర్పడుచున్నది" అని రిజర్వుబ్యాంకు వారు భారతదేశంలో 1939 నుండి 1943 వరకు పరపతి సంఘోద్యమాభివృద్ధిని సింహావలోకనము గావించుచు చెప్పుచున్నారు. దేశమునందలి మనుష్యశక్తిని, సాధన సంపత్తిని సమీకరించుటకు సహకార పరపతి సంస్థలు అత్యంతము తగియుండునని వారు చెప్పుచున్నారు.

1945-46 సం॥ లో రాష్ట్రీయ, కేంద్ర సహకార పరపతి బ్యాంకుల సంఖ్య 614. వాని సభ్యుల సంఖ్య 2,23,00. ఈ సంస్థలపెట్టుబడి ధనము 1944-45 లో 60 కోట్ల 40 లక్షలుగానుండెను. 1945-46 సం. లో అది 60 కోట్ల 97 లక్షల వరకు పెరిగినది. వ్యవసాయపరపతి సంఘములు 1,33,378 నుండి 1 46,958 వరకు పెరిగినవి. వీనిలో సభ్యులైనవారిసంఖ్య 5013 వేలనుండి 5501 వరకు పెరిగినది. వాని పెట్టుబడిధనము 30 కోట్ల 53 లక్షల నుండి 33 కోట్ల 01 లక్షల వరకు పెరిగినది. భూమి తనఖా బ్యాంకుల, సంఘముల సంఖ్య మారలేదు. అది 289 గా నుండెను. కాని వానిలో సభ్యులుగానున్న వారి సంఖ్య 139 వేల నుండి 142 వేలవరకు పెరిగెను. వాని పెట్టుబడి ధనము 780 లక్షల నుండి 837 లక్షల వరకు పెరిగెను. వ్యవసాయేతర పరపతి సంఘముల సంఖ్య 21,924 నుండి 23,838 వరకు పెరిగెను. వీని సభ్యుల సంఖ్య, పెట్టుబడిధనము గూడ హెచ్చెను. ఈ నాల్గు రకముల సహకారపరపతి సంఘముల, బ్యాంకుల లాభములు 1945-46 సం. లో 8,98,55,442 రు. నుండెను. 1944-45 సం॥లో ఈ లాభములు 8,02,13,433 రు మాత్రమే.

ఈ సంఘములను అజమాయిషీ చేయు నట్టి యూనియన్ల సంఖ్య 470. ఈ సంఖ్యలో బ్యాంకింగు యూనియన్లు చేరియుండలేదు. 1945-46 సం॥ 17 వ్యవసాయేతర భీమాసంఘములుండెను. పశువుల భీమాకంపెనీలు భారతదేశములో లేవు అని రిజర్వు బ్యాంకు వారు చెప్పుచున్నారు. అ. ప్రె.

ఏ వ్రా రేడియో

శనివారం, జూన్ 19.

మదరాసు. (2) 7-0 స్వాగతం 7-10 తెలుగులోవార్తలు. 7-30 పి. ఎస్. పద్మావతి, పాట. 8-0 ఇ. వార్తలు. 8-30 బాలానందం, శకుంతల సైకిలు నాటకం. 1-0 మహిళామండలి హంపీప్రసంగం. ఆచారాలు, అనువాయితీలు. 1-30 ఇ. వార్తలు. 2-5 తె. వార్తలు. 4-0 బిడ్డలకు ఇంగ్లీషు. 5-30 శారదా హరిహర వీణ పాట. 6 ఇ. వార్తలు, 6-30 గ్రామస్తులకు గ్రామాల ఉపద్రవాలు ప్రసంగం. 7-15 తె. వార్తలు. 7-30 స్వీయకవిత—సింగరి లక్ష్మీకాంతి కవి. 7-45 డి. కె. పట్టమ్మాళ్ 9-0 ఇ. వార్తలు. 9-15 మదరాసు ప్రభుత్వంవారి అభివృద్ధి పథకాలు ఇతర వేళలందు రికార్డులు.

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 16

జూలై 36.36/ ఆక్టోబరు 33.06/ డిసెంబరు 32.50/ మార్చి 32.27/ మే 32.07/ నా. జూలై 31.67/ నా. ఆక్టోబర్ 29.62/ నా.

మిడ్లింగ్ హోజరు	33.13
అక్టోబరు (గరిష్ఠధర)	33.16
(కనిష్ఠధర)	32.97

అక్టోబరు వాయిదా ధరలు

ప్రారంభం	బల	33.16
నిన్న		33.06
[illegible]	బల	33.06
నిన్న		33.09

అమ్మకము

అన్. సి. (డి.) ఇన్‌స్పెక్షన్సు క్రింద మద్రాసు, గవర్నమెంటు ఆక్షనదుకు [illegible] అండ్ కంపెనీవారిచే, ట్యూటికారిన్, ఎస్. ఎల్. టి. పాండూన్ దిబోవద్ద, ఈనెల 21, 22 తేదీలు ప్రతిరోజు ఉదయము 10 గంటలకు. మిగిలిపోయిన సామానులు అనగా పాంటూన్ నెట్సు, ఫెరసీ లంగిల్, కైరెడ్ స్క్రాపులు, రింకులు. వాళ్లకు, పట్టీలు వగైరాలున్ను ప్రాపెలర్ యూనిట్లు, ప్రెజర్‌గేజ్ కంపెనీ సర్లు, మిస్కెలి ఉపయోగపడదగిన ఇతర అయిటములు—విశేషముగా టేనులో ప్యాకింగు చేసినవి అమ్మబడును. కోరినవారికి వివరములు పంపబడును.

R. S.

దయాల్ ఇంక్

ఫౌన్‌టెన్ పెన్నులకు సర్వశ్రేష్ఠమైనది

కనుగనే ఆంధ్రదేశమున 100 కి 70 మంది దీనిని వాడుచున్నారు.

వీరుకూడ దయాల్ ఇంకునే వాడుడు.

దయాల్‌బాగు ఇంక్ ఫ్యాక్టరి, కాకినాడ.



భవిష్యద్వాణి

నీ విషయమై 1948 సం॥లో ఏమి జరుగబోవునో

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీ సరియైన భర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ నీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ నీ సరియైన చిరునామాయున్నూ పంపుటనే ప్రాసినంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితి మూలముగా నేను గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మాన్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అదృష్టార్థివ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా హామీవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేదా ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుచుచేయదగునను. వివరములు నా పూచీపైని పంపబడును. మేము పంపిన లోగట్టు నీకు తృప్తిగానుండని యెడల మైత్రము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,
(ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI,
(A. B. M.) KARTARPUR (E. P.)

ఎఫిడ్రెక్సు





శ్రీ మహా మైత్రేయ మత గ్రంథము

పండితారాధ్య చరిత్ర

పాఠకులకి సోదరనారకవి రచించిన ఉత్తమ ద్విపదకావ్యము. దా. విలుహరి నారాయణ రావుగారిచే పరిష్కరింపబడినది. దీని, పురాతన, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత విశిష్టముగ ఈ గ్రంథము ఇదివరకెప్పుడును ప్రచురింపయుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠికావాద కలదు. వెల రు. 5/- (ప్యాకింగు, పోస్టేజి రు. 1-5-0)

ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాసు.



వీరోష్ణస్థితి హెచ్చినప్పుడు మీ ప్రకృతి తారుమారవుతుంది. మీరు సుఖంగా అలసటచెంది చిరాగ్గా వుంటారు. జీవితం దుర్భరంగా తోస్తుంది. మీ ఆఫీసులో గాని యింటిలో గాని ఉషా ఫ్యాన్లు అమర్చుటంచే చేసని మిమ్ముల నోమిచేయదు. ఉషా ఫ్యాన్లు గొప్ప మెకానికల్ ప్రావీణ్యతో తయారైనవి. వాటివల్ల కావలిసిన చల్లని, నెమ్మదిగా గాలి కొనుతుంది. కరెంటు తక్కువగా ఉపయోగపడుతుంది. ఈ రకపులో కొనబడిన వాటికి యింకను అనేక మంచి లక్షణములున్నవి.

గ్యారంటీ సర్వీసు

ఏ. సి., & డి. సి. లో దొరకును.

ఉషా లైట్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్స్, 120, ఆర్మేనియన్ వీధి, బి. టి. మదరాసు.
లేదా సరాసరి మాకు వ్రాయండి.
ఉషా మెషినరీ కంపెనీ లిమిటెడ్., P. O. ధాకురియా, కలకత్తా.

A. A. S. 870

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St. G T Madras.